నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | సెప్టెంబర్ 10 2023 | www.navatelangana.com

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లిలోని జేఆర్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రోగ్రామింగ్ చైర్మెన్ జూలకంటి ప్రభాకర్ అధ్యక్షతన, కో ప్రోగ్రామింగ్ చైర్మెన్ శేషత్వం కష్ణ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం ఎంపిక చేసిన 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ చైర్మెన్ రాములు గౌడ్, ప్రత్యేక అతిథిగా డిస్ట్రిక్ట్ చైర్మెన్ శంకరి విజయేందర్ రెడ్డి, కార్యద ర్శి లాడె మల్లేశం, కోశాధికారి యన్.రామప్ప, డిస్ట్రిక్ట్ చైర్మన్ అన ంతరావ్ కులకర్ణి, మండల విద్యాధికారి కాండాపూర్ భీంసింగ్, వ్యాఖ్యాత పూర్ణక్రిషచణ లయన్ సభ్యులు హన్మంత్ గౌడ్, రాంగోపాల్, సునీల్ కుమార్,శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, గురుపాదం, భరతయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల గ్రామానికి చెందిన తుడుం యాదమ్మ, భోగం భాగ్యలక్ష్మి ఇటీవలే మృతి చెందారు. వారి కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎం.నరేందర్ రెడ్డి ఎస్ఎంఆర్ యువసేన సభ్యులతో కలిసి శనివారం పరామర్శించారు. తన వంతు సాయంగా ఇరు కుటుంబాలకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము నాయ కులు దాసరి ఆంజనేయులు యాదవ్, ఆరోల్ల దత్తాత్రేయ, పడమటి రవీందర్ రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ సంతోష్ రెడ్డి, నవీన్, దినేష్, తుడుం రాజు, శ్రీకాంత్ గౌడ్, రమేష్, నరేష్, వినేష్, జాంగిర్, కుమార్, చిన్న, గణేష్, మంగలి గణేష్, బాలేష్, హరీష్, వినోద్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు పులిమామిడి రాజు రాజీనామా

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పులిమామిడి రాజు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ముదిరాజ్ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తాను మూడేండ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీ చేరానన్నారు. పార్టీలోకి చేరిన తర్వాత బీసీల, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడాలని ఎన్నో కలలు కన్నానన్నారు. కానీ ఒక్కో కులానికి ఒక్కో పథకం కేటాయిస్తూ.. ప్రజలను మభ్యపెడుతూ బీసీలకు, సబ్బండ వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో 62 లక్షల జనాభా వున్న ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకపోవడం అన్యాయమన్నారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్యే సీట్లు కేటాయించే పార్టీకి మద్దతు ఇస్తామని చెప్పారు. త్వరలో తన కార్యాచరణ తెలియజేస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి మండల నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్, అనంతసాగర్ ఎంపీటీసీ ప్రభాకర్, మల్కాపూర్ రమేష్ ముదిరాజ్ , సంగారెడ్డి నియోజకవర్గ నాలుగు మండలాల కన్వీనర్లు అశోక్, జంగన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హై మాక్స్ లైట్స్ ప్రారంభం

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని మేదపల్లి గ్రామంలో శనివారం గ్రామ ప్రధాన కూడలి వద్ద సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ప్రారంభించారు.ఎంపి బిబి పాటిల్ నిధిల కింద వీటిని మంజూరు చేయడం జరిగిందన్నారు. హై మాక్స్ లైట్స్ నిధుల మంజూరుకు సహకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మెన్ శివకుమార్, సిడిసి చేర్మెన్ ఉమకాంత్ పాటిల్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పండరి, సాయన్న, రాములు, మల్లన్న, ప్రవీణ్, జగనత్, శివ పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరపాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మైనారిటీ నాయకులు మండపాల నిర్వహకులు పాల్గొన్న సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ గతంలో మాదిరిగానే అందరూ శాంతి యుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. హెూం మంత్రి మహమూద్ అలీ మిలాద్ - ఉన్ నబీ పండుగను ఎప్పుడు జరుపుకోవాలో చెబుతామని చెప్పడం జరిగిందని దానికి కనుగుణంగా జరపాలన్నారు. రహదారులపై వినాయక మండపాళ్లను ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసే సమయంలో సౌండ్స్ తగ్గించాలన్నారు. పట్టణంలో ఆకతాయిలపై దష్టి సారిస్తామన్నారు. త్వరలోనే మరోసారి పూర్తి స్థాయిలో పట్టణ పెద్దలతో సమావేశం నిర్వహిస్తామని అదేవిధంగా వివిధ విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిఐలు లాలు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ మైనార్టీ నాయకులు వాజిద్ అలీ, లియాకత్ అలీ, బీజేపీ నాయకులు బైండ్ల కుమార్, శ్రీనివాస్ గుప్తా. ఎండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు పాల్గొన్నారు.

నేటినుంచి సామాజిక పరివర్తన యాత్ర

నవతెలంగాణ రాయపోల్



దుబ్బాక నియోజకవర్గం పరిధిలో పది రోజులపాటు నిర్వహించే సామాజిక పరివర్తన యాత్రను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్ట్, అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అస శ్రీరాములు అన్నారు. రాజ్యాంగ హక్కులు, అధికారాలు, బాధ్యతల పట్ల యువతను సామాజిక చైతన్యం కోసమే ఈ పరివర్తన యాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. నేటికీ మూఢనమ్మకాల్లోనే మగ్గుతున్నారని, పీడిత వర్గాలు చైతన్యమై వారు హక్కులు బాధితులను తెలుసుకొని నడిచినప్పుడే రాజ్యాంగ ఫలితాలు పొందుతామని పేర్కొన్నారు. పీడిత వర్గాల్లో నేటికీ భూమి లేక , విద్య లేక , సరియైన ఉపాధి లేక, నివసించడానికి ఇల్లు లేక ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వీటన్నిటికీ పరిష్కారం పీడిత వర్గాలను చైతన్యం చేయడమేనని ఈ సామాజిక పరివర్తన ఉద్దేశమని తెలిపారు. ప్రజా సంఘాలు మేధావులు , ఉపాధ్యాయులు ఉద్యోగులు, విద్యావంతులు యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. పాదయాత్ర ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు దుబ్బాక నియోజకవర్గంలోని మండలాల్లో కొనసాగుతుందన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ మిరు దొడ్డి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అందెలో విద్యార్థుల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ ద్వారా సర్పంచ్ పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అభ్యర్థులుగా నర్మట అర్చన, పార్వతి రూప, లగిశెట్టి విశాల్, నర్మెట సాయి కుమార్ పోటీలో నిలిచారు. ఎన్నికల అధికారులుగా రిటర్నింగ్ అధికారిగా రాహుల్ రెడ్డి, స్టేజ్ టు ఆఫీసర్‌గా రాజేందర్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా గణపతి ఏపీఓగా ధనుష్‌రెడ్డి, పోలింగ్ ఆఫీసర్లుగా నవీన్ కుమార్, ప్రణవి విధులు నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల విద్యార్థులు ఓటు హక్కును చక్కగా వినియోగించుకున్నారు. సర్పంచిగా నర్మెటఅర్చన గెలుపొందడంతో.రాబోయే ఎన్నికల్లో మేము బాధ్యతాయుతంగా ఓటు వేస్తామని, నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవడానికి కుటుంబ సభ్యులను చైతన్యం చేస్తామని, ఎన్నికలల్లో ప్రలోభాలకు గురికావద్దని విద్యార్థులు తెలిపారు. హెచ్ఎం అంజిరెడ్డి, టీచర్లు నరసింహారెడ్డి, అంజు కుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, గౌస్ మియాన్,అజయ్ కుమార్, విజయ్ కుమార్, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా ఐదో వార్షికోత్సవం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలో శనివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహంకాళీ ఐదో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతన్నాయి. శనివారం ఉదయం గ్రామంలోని నల్ల పోచమ్మ ముత్యాలమ్మ గ్రామ దేవతలకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నల్ల పోచమ్మ మహంకాళి మాతమ్మలకూ బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వేళ ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రెడ్డి సంఘం నాయకులు మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.










అట్టహాసంగా ఎస్ఎఫ్ఐ ప్లీనరీ ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు సాను
- ఆహ్వాన సంఘం నుంచి పలువురి సౌహార్థ సందేశాలు
- స్ఫూర్తిదాయక ఉపన్యాలు...ఉత్తేజితులైన ప్రతినిధులు
- కార్యకలాపాల నివేదికపై చర్చ...29 తీర్మానాలు
- సంఘం జెండావిష్కరణ...అమరులకు జోహార్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అత్యంత ఉత్సహాపూరిత వాతావరణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ అంథోని పాఠశాలలో శనివారం ప్లీనరీ సమావేశాల్ని సంఘం జాతీయ అధ్యక్షులు వీపీ సాను ప్రారంభించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభం సభలో ఆహ్వాన సంఘం నుంచి సెయింట్ ఆంథోని విద్యా సంస్థల డైరెక్టర్ విజయసాయిరెడ్డి స్వాగతోపన్యాం చేశారు. ఆహ్వానం సంఘం నాయకులు పలువురు ప్రతినిధులనుద్దేశించి సౌహార్ధ సందేశాలిచ్చారు. జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు ఆహ్వాన సంఘం ప్రతినిధుల స్ఫూర్తిదాయకమైన ఉపన్యాలు ప్రతినిధుల్ని ఉత్తేజితుల్ని చేశాయి. రెండు రోజుల పాటు జరిగే ప్రతినిధుల సభల్లో కార్యకలాపాల నివేదికపై జిల్లాల వారిగా ప్రతినిధులు చర్చలు జరిపారు. విద్యా రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై 29 తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. సంఘం జెండాను ఆర్ఎల్ మూర్తి ఆవిష్కరించారు. అమరుల స్థూపానికి పూలు జల్లి జోహార్లు అర్పించారు. మెరుగైన సమాజం కోసం విద్యార్థులు పోరాటాల్లోకి రావాల్సిన అవసరముందని పలువురు వ్యక్తులు పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం నుంచి సెయింట్ ఆంథోని విద్యా సంస్థల డైరెక్టర్ విజయరెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వాస్తవాల ఆధారంగా విషయాల్ని పరిశీలించాలన్నారు. విద్యార్థులు ఉన్నతంగా జీవించడమే కాకుండా సమాజం కోసం పనిచేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఉన్నత లక్ష్యాల కోసం పోరాడుతున్నందున మా సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ మెదక్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి అతిమేల మాణిక్యం మాట్లాడుతూ విద్యాల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడమే కాకుండా సమాజ హితం కోసం పాటుపడే ఎస్ఎఫ్ఐపై సంఘ్‌పరివార్ శక్తుల దాడులకు జడిసే ప్రసక్తిలేదన్నారు. దాడులకు భయపడకుండా సంగారెడ్డిలో జరిగిన ర్యాలీ, బహిరంగ సభకు విద్యార్థిలోకం ఉవ్వెత్తున కదలివచ్చిందంటే ఎస్ఎఫ్ఐకి విద్యార్థి లోకంలో ఉన్న ఆదరణ ఏమిటో రుజువైందన్నారు. ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐలో పనిచేయడమంటే ఈ దేశం కోసం ప్రజల కోసం పని చేయడమే అవుతుందన్నారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం కుల, మత విద్వేశాలను పెంచిపోషించేలా నూతన విద్యా విధానాన్ని తీసుకువస్తుందన్నారు. మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.రాజయ్య మాట్లాడుతూ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర ఎస్ఎఫ్ఐకి మాత్రమే ఉందన్నారు. భగత్ సింగ్, అల్లూరి వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పనిచేస్తుం దన్నారు. త్యాగాల చరిత్ర కల్గిన విద్యార్థి ఉద్యమంగా ఎస్ ఎఫ్ఐ దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. టీఎస్‌యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ బీజేపీ ప్రభు త్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వల్ల సామాజిక వర్గాలకు విద్య దూరమయ్యే ప్రమాదముందని అన్నారు. ఎన్ఈపీని విద్యార్థి, ఉపాధ్యాయ లోకం వ్యతిరేకించి పోరాడాలని కోరారు. ప్లీనరీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి ఎగురవేశారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం వర్ధిల్లాలి అంటు నినదించారు. అనంతరం ఉద్యమంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు. అమరుల్ని స్మరిస్తూ వీరులారా...! వందనం. అమరులారా వందనం అంటూ పీఎస్ఎం కళాకారులు పాటలు పాటారు. అదే విధంగా ఎస్ఎఫ్ఐలో పనిచేసి మీడియా, వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురికి ప్లీనరీ సమావేశాల్లో ఎస్ఎఫ్ఐ



జాతీయ అధ్యక్షులు వీపీ సాను చేతుల మీదుగా ఫైల్ అందజేశారు.

నివేదికపై చర్చలు...29 తీర్మానాలు

ప్లీనరీ సమావేశాల ప్రారంభ సభ ముగిశాక ప్రతిని ధులు సభలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడా దిలో ని ర్వహించిన కార్యకలాపాల నివేదికపై 33 జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు జిల్లాల వారిగా చర్చించారు. రా బోయే కాలంలో చేయాల్సిన పోరాట కర్తవాలను రూపొం దించేం దుకు పలు సూచనలు చేశారు. ప్లీనరీ సమావేశాల్లో వివిధ అంశాలపై 29 తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

ఆహ్వాన సంఘం భారీ ఏర్పాట్లు

ప్లీనరీ సమావేశాల నిర్వహణ కోసం ఏర్పడిన ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు జరగనున్న సమావేశాలు విజయవంతమయ్యేందుకు అన్ని ఏ ర్పాట్లు చేశారు. రుచికరమైన భోజనాలు, టిఫిన్స్ పెడుతున్నారు. ప్రతినిధులు, నాయకులకు వసతి సదుపాయం కల్పించారు. సంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు ఎంతో క్రమశిణతో వాలంటీర్లుగా సేవలందిస్తున్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు సైతం రాత్రింబవళ్లు కష్టపడుతూ ఏర్పాట్లను చూస్తున్నారు.







రాజీమార్గాన కేసుల పరిష్కారం

జిల్లా జడ్జి జి.సుదర్శన్

నవతెలంగాణ-సంగారెడ్డి






రాజీమార్గాన కేసుల పరిష్కారంతో సమయం ఆదా అవుతుందని జిల్లా జడ్జి జి.సుదర్శన్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. సుదర్శన్ అధ్యక్షతన శనివారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏడు బెంచీలు, మిగతా నాలుగు బెంచీలు జహీరాబాద్ నారాయణఖేడ్ జోగిపేట్ కోర్టులలో ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోకాదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జి.సుదర్శన్ మాట్లాడుతూ రాజీమార్గాన కేసులను పరిష్కరించడంతో కక్షిదారులకు పరిహారం అనుకున్న సమయంలో అందుతుందన్నారు. ఫ్యామిలీ కోర్టు జడ్జ్ శ్ ఎం. లావణ్య రెండ ఆవదనపు జిల్లా జడ్జ్ డాక్టర్ పి. కృష్ణార్జున సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. రాధాకృష్ణ చౌహన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. హనుమంత్ రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణ్ చారి, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శాలిని, అనిత, తేజశ్రీ, బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ నర్సాపూర్: చిన్న చిన్న తగాదాలతో కేసుల్లో ఇరుక్కొని కోర్టుల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడటం కన్నా రాజీ కుదుర్చుకోవడమే రాజ మార్గమని నర్సాపూర్ మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ కే అనిత అన్నారు. శనివారం నర్సాపూర్ కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో తగాదాలు పడి కేసుల్లో ఇరుకోని కోర్టు ల చుట్టూ తిరుగుతూ తమ విలువైన కాలాన్ని వృధా చేసుకొని బాధపడవద్దన్నారు .కక్షిదారులు ఆలోచించి ఇరువర్గాల వారు కలిసిమెలిసి ప్రేమానురాగాలతో ఉండటం కోసం కేసులలో రాజి కుదురుచుకోవాలన్నారు .రాజి చేయదగ్గ కేసులలో రాజి చేసుకోవడమే రాజమార్గం అని ఆమె అన్నారు. అనంతరం కక్షిదారుల మధ్య రాజి కుదిరించి వీలైన కేసులను కొట్టివేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రాఘవేంద్ర, ఏజీపీ సత్యనారాయణ,తూప్రాన్ డిఎస్పి యాదగిరిరెడ్డి, సీనియర్ న్యాయవాది ఎండి జాఫర్ అలీ, సీఐ షేక్ లాల్ మదర్, ఎస్సై లు శివకుమార్, శివ ప్రసాద్ రెడ్డి, లోక్‌ఆదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ, మండల్ లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి, సీనియర్ న్యాయవాది జి శ్రీనివాస్ గౌడ్ ,కోర్టు సూపరిండెంట్ జంగా శ్రీనివాస్, లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది.కోర్టు కానిస్టేబుల్స్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: రాజీమార్గమే రాజా మార్గమని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. రఘురాం అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సిద్దిపేట న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. రాజీ చేసుకోదలచిన క్రిమినల్ కేసులు, మోటారు ప్రమాద కేసులు, గృహహింస, ప్రి లిటిగేషన్ కేసులు మొత్తం 4,473 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను, పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి ఈ లోక్ అదాలత్ సరైన వేదిక అన్నారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వాతి రెడ్డి మాట్లాడుతూ ఒకసారి లోక్ అదాలత్ లో కేసు రాజీ అయితే మళ్లీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని చెప్పారు. కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జి భవాని, ఎస్.స్వాతిరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చందన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. శ్రావణి యాదవ్, ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ జనార్దన్ రెడ్డి, న్యాయవాదులు శ్రీకర్ రెడ్డి, ఆత్మ రాములు, లింగయ్య గౌడ్, యెన్. బాలయ్య, లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఎల్. మధుసూదన్ రెడ్డి, ఏ. ప్రశాంతి, ఏ. శ్రీనివాస్, రెగ్యులర్ కోర్టు స్టాఫ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట: జోగిపేట కోర్టు ఆవరణ లో శనివారం జాతీయ లోక్ అ దాలత్ కార్యక్రమాన్ని జోగిపేట కోర్టు జడ్జి ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మొత్తం 686 కేసులను పరిష్కరించినట్టు జడ్జి తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు విట్టల్ రెడ్డి, నారాయణరెడ్డి, జహంగీర్ రెడ్డి, శ్రీకాంత్, నర్సింలు, మల్లేష్, వెంకటకష్ణ పాల్గొన్నారు.

రేపటి నుంచి అంగన్వాడీల సమ్మె

పోస్టర్ ఆవిష్కరించిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి




అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రేపటి నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన సమ్మె పోస్టర్‌ను సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు చేతుల మీదగా శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్, ఆయాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత గ్రాట్యూటీ పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలనే డిమాండ్‌తో చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ధరలు పెరిగినప్పుడు వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని అంగన్వాడి ఉద్యోగులు అడిగితే.. సమ్మెలకు వెళ్తే సస్పెండ్ చేస్తామని బెదిరించడం సరికాదన్నారు. 40 ఏండ్ల నుంచి అంగన్వాడి ఉద్యోగులుగా పనిచేస్తున్నా.. నేటికీ కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు, సర్వేలతో పాటు అనేక రకాల పనులు చేస్తున్నా వారి వేతనాలు మాత్రం పెంచలేదన్నారు. వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని.. ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తారని.. వారి పోరాటానికి సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబురావు, యూనియన్ అధ్యక్షులు శశికళ, నాయకులు ఏసు మని, జమున, భ్రమరాంబ, సంగీత, కష్ణవేణి, నాగరాణి, వజ్ర మాల, రజిత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక : దుబ్బాక పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 11 నుంచి అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె పోస్టర్‌ను అంగన్వాడీ ఉద్యోగులతో కలిసి సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, వీరంతా బడుగు ,బలహీన వర్గాలకు చెందిన మహిళలే నని తెలిపారు.గత 48 ఏళ్లుగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలను అందిస్తున్నారని వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, తదితర చట్టబద్ధమైన సౌకర్యాలేవి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేసారన్నారు. కర్నాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుయేట్ చెల్లిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి వాళ్ళ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వీఆర్ఏ, గ్రామపంచాయతీ సెక్రటరీలను, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ నాగరాణి, పద్మ, విజయ, పుష్ప, భూలక్ష్మి, బసవరాణి, రమ, చంద్రకళ, మంజుల, కవిత, అంజమ్మ, వసంత, విజయ, మరియరాణి, జ్యోతి, దేవమ్మ తదితరులున్నారు.

బ్రాహ్మణులకు ఇచ్చిన హామీని మంత్రి నిలబెట్టుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు.. జహీరాబాద్ బ్రాహ్మణులకు మండపంతో పాటు భవన నిర్మాణానికి రూ.36 లక్షలు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపో యారని సమాజం అధ్యక్షులు రాజ్ కుమార్ దేశ్ పాండే అన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావును కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. గత ఎన్నికల సమయంలో బ్రాహ్మణ సమాజ మండపానికి స్థలం, బ్రాహ్మణుల భవన నిర్మాణానికి స్థలంతో పాటు నిర్మాణానికి రూ. 36 లక్షలు కేటాయిస్తానని మంత్రి హరీశ్ రావు హామీ ఇచ్చారన్నారు. కానీ నేటికీ ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పుడైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని స్థలం, నిధులను తక్షణమే మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలచందర్ జోషి, మహిళా అధ్యక్షురాలు సరస్వతీ కులకర్ణి, శ్యామ్ రావు, అల్గోల్ రమేష్, చంద్రకళ, భవాని, రాఘవేంద్రరావు, జగదీష్ కులకర్ణి, ఆదిత్య కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని 2వ వార్డులో చింతా ప్రభాకర్ పర్యటన



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 2వ వార్డులో హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా వార్డులో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ చేసి.. తదనంతరం స్కూటీ పై వార్డు మొత్తం పర్యటించి.. వార్డు సభ్యుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురి నివాసాలకు వెళ్లి 'టీ' తాగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, వెంకటేశ్వర్లు, నర్సింలు, డా.శ్రీహరి, వెంకటేష్ ప్రదీప్, దిలీప్, వార్డు సభ్యులు పాల్గొన్నారు..



నరత్తోంను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన ఏర్పుల నరోత్తంను జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఘనంగా సన్మానించారు. శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నరోత్తం మర్యాదర పూ ర్వకంగా కలవగా.. శాలువా, పూలమాలతో ఆయన్ను ఎమ్మెల్యే సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, బాబి, సయ్యద్ మసీద్ హుస్సేన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆరు లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, సర్పంచులు రేఖా కృష్ణ, ఖదీర్, ఆంజనేయులు శివరాజ్, జనార్ధన్, ప్రకాశం చారి, ఎంపీటీసీలు స్వాతి ప్రభాకర్ రెడ్డి బత్తుల సంతోష మహేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, నాయకులు గోకర్ శ్రీధర్ గౌడ్ బృందం పాల్గొన్నారు.



బస్తీ దర్శన్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లోని సాయినగర్ కాలనీలో శనివారం బస్తి దర్శన్ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ పాల్గొన్నారు. ఇటీవల కాలనీలో వేసిన డ్రయినేజీ పైప్ లైన్ వల్ల రోడ్లు గుంతలుగా మారి అస్తవ్యస్తంగా తయారయ్యాయని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువ చ్చారు. కాలనీలో రోడ్డు మరమ్మతు పనులు, సీసీరోడ్ల నిర్మాణం త్వరలో చేపడతామని ఈ సందర్భంగా కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారితో కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,అప్పల భాస్కర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, నారాయణ, ప్రీతీగౌడ్, అర్చన, అంజి, మహిళలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.



గీతంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కాళోజీ నారాయణరావు 109వ జయంతిని శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. కవిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా, తెలంగాణ ప్రజా కవిగా పేరొందిన పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం విధితమే. గీతమ్‌లో నెలకొల్పిన కాళోజీ నారాయణరావు విగ్రహానికి గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ పుష్పాలతో ఘన నివాళ్లర్పించారు. కాళోజీ సగటు మానవుల సంక్షేమం కోసం తన జీవితాంతం కృషి చేశారంటూ, ఆయన మానవీయ సేవలను స్మరించుకున్నారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



పుట్టినరోజు సందర్భంగా అన్నదానం..

నవతెలంగాణ-కొండాపూర్

తెలంగాణ గొర్రెల, మేకల పెంపకదారుల సంక్షేమ సంఘం సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు కొమురయ్య కురుమ పుట్టినరోజు వేడుకలను అభిమానులు, గ్రామ ప్రజల మధ్య శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పుట్టినరోజు సందర్భంగా సుమారు 150 మందికి పైగా భోజనం పెట్టడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ కాలం తనకు అనుగుణంగా ఉంటే ఇంకా ఎక్కువ మందికి సాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు జి శ్రీకాంత్, కొండాపూర్ మండలం గొర్రెల మేకల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె.ఆంజనేయులు, సంగారెడ్డి మండల అధ్యక్షులు శశి, దివాకర్, లక్ష్మణ్ గౌడ్, మలేష్, రహీం, కిట్టు, నవీన్, మహేష్, కోనాపూర్ శివాజీ సేన సభ్యులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ఏర్పాటుపై కౌన్సిలర్ హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి

పట్టణంలోని 31, 32 వార్డుల ప్రజల కోసం బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడానికి వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా అడిగిన వెంటనే స్పందించి బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడం పట్ల కౌన్సిలర్ రామప్ప హర్షం వ్యక్తం చేస్తూ.. చింతా ప్రభాకర్‌కి, మంత్రి హరీశ్‌రావుకి వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

- ఏండ్లు గడుస్తున్న మరమత్తులకు నోచని వైనం
- వేధిస్తున్న వైద్యుల కొరత
- పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-ఝరాసంగం

ఎల్గోయి పశువైద్యశాల పరిధిలోకి పొట్టిపల్లి, బర్దిపూర్, మాన్సూర్, కృష్ణాపూర్, బిడేకన్నే, సిద్దాపూర్, చిలేపల్లి, వనంపల్లి, చిలేపల్లి తండా,బొజ్యానాయక్‌తాండాలు వస్తాయి. ఈ పది గ్రామాల పరిధిలో దాదాపు 5 వేలకు పైగా పశువులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే పశువులకు తగ్గట్టు సరైన సిబ్బంది లేక సరైన సమయంలో చికిత్సలు అందించేందుకు సుముఖత చూపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ భవనంలో విధులు నిర్వహించాలంటే సిబ్బంది సైతం ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందిం చి కొత్త భవనాన్ని నిర్మించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

> ‘మూగజీవాలకు వైద్యం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పశువైద్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే ఇటీవల సంచార వైద్యం కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. వైద్య సేవలు అందించడంలో మక్కువ చూపుతున్నప్పటికీ.. కొత్త భవనాల నిర్మాణంలో మాత్రం ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. దీంతో ఎల్గోయిలో ఉన్న పశువైద్య కేంద్రం శిథిలావస్థకు చేరింది. చిన్నపాటి వర్షాలు కురిస్తేనే పై కప్పు నుంచి వర్షపునీరు గదుల్లోకి చేరుతున్నది. దీంతో పశువైద్య శాలలో ఉన్న విలువైన మందులతో పాటు రికార్డులు తడిసి ముద్దయిపోతున్నాయి. పశు వైద్యశాలకున్న కిటికీల తలుపులు ఊడిపోయాయి. పైకప్పు పెచ్చులూడీ కూలిపోయే దశకు చేరింది.’



ఉన్నతాధికారులకు నివేదించాం

నూతన పశు వైద్యశాల నిర్మాణానికి ఇప్పటికే ఉన్నత అధికారులకు నివేదిం చడం జరిగింది. చాలాసార్లు ప్రజా ప్రతి నిధులకు సైతం విన్నవించాం. శిథిలా వస్థకు భవనం చేరుకోవడంతో వర్షపు నీరు చేరి పలు రికార్డులు, మందులు తడిసి పాడైపోతు న్నాయి. మండలంలో మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది లేక గ్రామాలలో క్యాంపులు నిర్వహిం చేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రస్తుతం గాలికుంటు, నట్ట లు, చర్మ వ్యాధికి సంబంధించి క్యాంపులు నిర్వహిస్తున్నాం.

– సునీల్ దత్,
మండల పశువైద్య అధికారి ఝరాసంగం

అందీఅందని వైద్యంతో మూగజీవుల అవస్థలు

పశువైద్యంపై నిర్లక్ష్యం కొనసాగుతోంది. మూగజీవులే కదా..! బతికినా..చచ్చినా.. ప్రశ్నించేవారెవరు అనే రీతిలో వైద్యసేవలందిస్తున్నట్టు పలువురు మండిపడుతున్నారు. పలు వైద్యశాలల్లో డాక్టర్ల కొరత, వైద్యులున్నచోట అందుబాటులో లేని పరిస్థితి నెలకొంది. ఒకే వైద్యుడు రెండు, మూడు ఆస్పత్రులకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. 'ఇన్‌చార్జి' బాధ్యతలున్న చోటుకి ఒక్కసారి కూడా వెళ్లని డాక్టర్లూ ఉన్నారు. అటెండర్లు, స్వీపర్లు, కొద్దో గొప్పో వైద్యం తెలిసిన ప్రైవేట్ వ్యక్తులు.. తోచిన వైద్యం చేసి పశువుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పొదుగు వాపు, పాము, కుక్కకాటు వ్యాక్సిన్ల సరఫరాను ప్రభుత్వమే మరిచింది. ఇక పశుసంవర్ధకశాఖ జిల్లాస్థాయి అధికారులైతే ఏనాడో వైద్యశాలలను సందర్శించటం మానేశారు. మొత్తంగా పశు వైద్యం.. అందని ద్రాక్షే మిగిలింది అని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు.



ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరంలా ఉపయోగపడుతున్నదని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. హగ్గెల్లి గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు రూ.1,00,000, మొగుడంపల్లి జాడిమల్కాపూర్ గ్రామానికి చెందిన కిష్టమ్మకు రూ.48 వేల సీఎం సహాయ నిధి చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఎంతోమంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ యాదవ్, కోహీర్ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, మొగుడంపల్లీ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్, గ్రామ సర్పంచ్ రాజు, ఎంపీటీసీలు రాములు, సంపత్ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.



బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని అండూరు నుంచి పటాన్చెరు వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. అంతేకాకుండా ఆ బస్సులో ఎమ్మెల్యే బృందం కొద్ది సేపు ప్రయాణించారు. కాగా ప్రతిరోజు ఉదయం 08 గంటలకు అండూరు నుండి పటాన్చెరు వరకు, తిరిగి సాయంత్రం 05 గంటలకు పటాన్చెరు నుండి అండూరు వరకు బస్సు సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, సర్పంచులు ఖదీర్, ఆంజనేయులు శివరాజ్, జనార్ధన్, ఎంపీటీసీలు స్వాతి ప్రభాకర్ రెడ్డి బత్తుల సంతోష మహేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

అందరికీ అభివృద్ధి ఫలాలు..

నవతెలంగాణ-జిన్నారం

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అమలు చేస్తూ.. అందరికీ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎంపీపీ రవీందర్ గౌడ్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవలే దళితబంధు, మైనార్టీబంధు, బీసీబంధు గృహలక్ష్మి లాంటి విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిందని.. పూర్తి పారదర్శకతతో అర్హులైన వారిని ఎంపిక చేసి, విడతలవారీగా పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఏదైనా సంక్షేమ పథకం ప్రారంభించినప్పుడు తొలి దశలోనే అందరికీ అమలు చేయడం ప్రపంచంలో ఎవరికి సాధ్యం కాదని, ఈ విషయంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. మండల పరిధిలోని ప్రతీ గ్రామంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు, పరిశ్రమల సహకారంతో వందల కోట్ల అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామన్నారు.

కాలుష్యంతో ఇబ్బందులు..

సభలో కాలుష్యం అంశం చర్చకు రాగానే పలువురు సభ్యులు పీసీబీ తీరుపై ఆగ్రహం వెల్లగక్కారు. ఈ నేపథ్యంలో రామచంద్రపురం పీసీబీ ఈఈ కుమార్ పాఠక్ మండలంలోని పలు పరిశ్రమలపై చర్యలు తీసుకుంటు న్నట్టు ఓ జాబితాను సమర్పించారు. అయితే అసలు మీరు చర్యలు తీసుకున్నారా? తీసుకోబోతున్నారా? ఏం చేయబో తున్నారంటూ? జాబితా వివరంగా లేదని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ పిసిబి అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. ఈ దశలో ఎంపీటీసీ జనాభాయ్, ఆకుల భార్గవ్, సర్పంచులు సత్యనారా యణ, ప్రకాశం చారి, వెంకటేశం గౌడ్‌లతోపాటుగా పలువురు సభ్యులు మండ లంలో కాలుష్య సమస్య విపరీతంగా పెరిగిం దని, వర్షం పడితే పరిశ్రమల కాలుష్య జలాలు యదేచ్ఛగా చెరువుకుంటలోకి వదులుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దశలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలుష్య నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని.. పరిశ్రమలు మూసివే యాల్సిన అవసరం లేదని పరిశ్రమలు మూతపడితే కార్మికులకు ఇబ్బందులు ఉంటాయని ఈఈ కుమార్ పాఠక్‌కు సూచించారు. నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం లాంటివి చేయాలన్నారు.

సభలో పంచాయతీరాజ్ విభాగం అంశం చర్చకు రాగానే కాజిపల్లి గ్రామంలో డీఎంఎఫ్ రూ.10 లక్షల నిధులకు సంబంధించిన అంశంపై కాజిపల్లి ఎంపీటీసీ ఆకుల భార్గవ్ పంచాయతీరాజ్ ఏఈ మల్లేశంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే రూ.50 లక్షల సొంత నిధులు కాజిపల్లికి కేటాయించగా వాటిని పూర్తిస్థాయిలో ఖర్చు చేశారా.. ఏ ఏ పనులు పూర్తి చేశారని నినిలదీశారు. అంతకు ముందు సభలో వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, వెటర్నరీ, విద్యా విభాగం, ఉద్యాన శాఖ అంశాలను అధికారులు డాక్టర్ కోమల, రవీంద్రనాథ్ రెడ్డి, జెమిని కుమారి, విశ్వ చైతన్య తదితరులు వివరాలను సభకు వివరించారు. సభలో విద్యుత్ అంశం చర్చకు రాగా సర్పంచులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, రేఖా కృష్ణ, వెంకటయ్య, ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, తదితరులు విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఈ రాజు దృష్టికి తీసుకువచ్చారు.ఎలు చేస్తారా వెళ్ళిపోతారా?



విద్యుత్ సమస్యపై సభలో అంశం చర్చ జరుగుతుండగా ఎమ్మెల్యే జిఎంఆర్ జిన్నారం విద్యుత్ ఏఈ రాజును మందలిస్తూ వారం రోజుల్లో మండలంలోని వివిధ ప్రాంతంలో గల విద్యుత్ సమస్యలను పూర్తిచేయాలని.. లేదంటే ఇక్కడి నుండి వెళ్లిపోవాలని ఆదేశించారు.

మండల పరిషత్ కు ప్రత్యేకంగా రావాల్సిన వివిధ రకాల నిధులకు గాను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీపీ రవీందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. అలాగే మండల కేంద్రంలో కోర్టు ఏర్పాటు విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సర్వసభ సమావేశంలో సర్పంచులు ప్రకాశం చారి, రేఖా కృష్ణ, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటయ్య, ఖదీర్, ఎంపీటీసీలు వెంకటేశం గౌడ్, బత్తుల సంతోషి మహేష్, స్వాతి ప్రభాకర్ రెడ్డి, జాన భాయ్, ఆకుల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వచ్చాకే.. గొల్ల కురుమలకు గుర్తింపు

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో గొల్ల కురుమలకు గుర్తింపు వచ్చిందని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండల పరిధిలోని కోడెకల్ గ్రామ గొల్ల కురుమలకు మంజూరైన 12 యూనిట్ల గొర్రెలను లబ్దిదారులకు శుక్రవారం రాత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్ల కురుమల జీవనోపాధి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నా రన్నారు. వారికి గొర్రెల పథకం ద్వారా గొర్రెలను అందించి ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహదపడుతున్నారన్నారు. గొల్ల కురుమలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోడేకల్ సర్పంచ్ పద్మ నరసింహారెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వెటర్నరీ అధికారి సంధ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, అనిల్ రెడ్డి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ పౌరుడి విజయం వెనుక గురువు హస్తం



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రతీ పౌరుడి విజయం వెనకాల వారి గురువు హస్తం కచ్చితంగా ఉంటుందని జహీరాబాద్ సీఐ బి.రాజు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఆర్ఎల్ఆర్ పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ బి.రాజు, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. తమ గురువుల వల్లనే తాము నేడు ఈ స్థాయిలో ఉన్నామన్నారు. ఇతర వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవంతో కూడుకున్నదన్నారు. వారి వద్ద ఓనమాలు దిద్దిన విద్యార్థులు.. వారి ముందే నేడు వివిధ రంగాల్లో రాణిస్తుంటే ఆ గురువులు ఎంతో సంతోషపడు తారన్నారు. నేడు రోజురోజుకు విద్యా విధానంలో చాలా మార్పులు చోటుచేసుకుంటున్నాయని.. ఆ మార్పులకు అనుగు ణంగా ఉపాధ్యాయులు కూడా నూతన విధానంతో విద్యను బోధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ట్రాస్మా వారు ప్రైవేట్ పాఠశాలలలో విద్యను బోధిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. హయత్ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఉపాధ్యాయులందరికీ ధృవ పత్రాలతోపాటు ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బస్వరాజ్, ముఖ్య వక్తగా కృష్ణకు మార్, ట్రాస్మా రాష్ట్ర కన్వీనర్ రాఘవేందర్ రెడ్డి, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు దశరథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు టి.కృష్ణారెడ్డి, సలహాదారు అయ్యప్పరెడ్డి, డాక్టర్ అలీముద్దీన్, న్యాయవాది డాక్టర్ షఫియొద్దీన్, ట్రాస్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షణా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా సర్వ శిక్షలో వివిధ హొదాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కొత్త కలెక్టరేట్ చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గత వారం రోజులుగా సర్వ శిక్షణ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక నిరసన దీక్షా శిబిరానికి శనివారం వెళ్లి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. గత పందొమ్మిదేండ్లుగా కాంట్రాక్టు విధానంలో అయిదు వందల వేతనంతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. వివిధ మండల వనరుల కేంద్రాల్లో కంప్యూటర్ ఆపరేటర్లు, ఎమ్ ఐఎస్ కో ఆర్డీనేటర్లు, మెస్సెంజర్లు, కాంప్లెక్స్ రిసోర్సుపర్సన్లు కేజీబీవి ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించగానే కాంట్రాక్ట్ విధానం తొలగిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇన్ని ఏండ్లుగా విద్యా శాఖలో పనిచేస్తున్న వారిని క్రమబ ద్ధీకరించక పోవడం బాధాకరమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ.. సర్వ శిక్ష ఉద్యోగ ఎలందరికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి, సర్వ శిక్ష ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులు ఏదైనా ఉద్యోగ పోటీ పరీక్షల రాయడా నికి కూడా అనుమతి ఇవ్వక పోవడం శోచనీయమన్నారు. మహిళా ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల్లాగా ప్రసూతి సెల వులు ఇవ్వాలన్నారు. శిశు సంరక్షణ సెలవులు కూడా మం జూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, లక్ష్మయ్య యాదవ్, జిల్లా ఉపాధ్య క్షులు నాసర్ పటేల్, జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్, హతూ్నర అధ్యక్షులు బాణోత్ రవీందర్, సర్వ శిక్ష ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూపరాని, జిల్లా అధ్యక్షులు శేషాద్రి, వివిధ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని అల్గోల్ మైనార్టీ గురుకులంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్స్ జె.రాములు, జమీల్ కాళోజి నారాయణరావు తెలంగాణ భాషా ఔనత్యాన్ని వివరించారు. మాండలిక భాష, తెలంగాణ ప్రాంతీయ భాష యొక్క గొప్పతనాన్ని.. వారి ఉద్యమకాంక్షను జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీజీటీ రాజు, కళాశాల తెలుగు అధ్యాపకుడు పవన్ కుమార్, టీజీటీ తెలుగు నర్సింలు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం, డిప్యూటీ వార్డెన్ సమీయోద్దీన్ జూనియర్ అసిస్టెంట్ ఇరాఫన్, సాగర్, స్టాఫ్ నర్స్ సోలోమోన్ రాజ్ ఇమ్రాన్ పీఈటీ అనిల్, కాసింలు పాల్గొన్నారు.

ఆచార్య డిగ్రీ కళాశాలలో పద్మభూషణ్ కాళోజి నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకుడు నర్సింలు మాట్లాడుతూ.. తెలుగు భాషకు కాళోజి కృషి ఎనలేనిది అని కొనియాడారు. అదే విధంగా కళాశాల తెలుగు భాషా పండితులు ఎం.రమేష్ మాట్లాడుతూ.. తెలుగు భాష యాస అనేది మన గుండె లోతుల నుంచి వస్తుందన్నారు. అదేవిధంగా తెలుగు అధ్యాపకుడు ఎం.రమేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నందు గౌడ్, నవీన, నికిత, ఇర్షాద్ సుల్తానా, దత్తు, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ శ్రేణుల ధర్నా

నవతెలంగాణ-రామచంద్రాపురం

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కరికే సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం రామచంద్రాపురం పట్టణంలో టీడీపీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కరికే సత్యనారాయణ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు దేశంలో ప్రపంచ దేశాలలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుంచిన నాయకుడిని అక్రమంగా వైసీపీ నాయకులు అరెస్టు చేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వైసీపీ చేస్తున్న దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని.. రాబోయే రోజుల్లో టిడిపి బలోపేతమై కచ్చితంగా అధికారంలోకి వస్తుం దని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా మరింతగా ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు అశోక్ కుమార్, కృష్ణ గౌడ్, అశోక్, ఓం శ్రీ సాయి నజీంల్, నహీం, ఖలీల్, రఫీక్, శ్రవణ్ రెడ్డి, రమా గౌడ్, పాండు, రవికాంత్‌రెడ్డి, రామచంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని పాలడుగు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎంజి స్టీవెన్ సన్ ఇటీవలే ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు అందుకున్నారు. దీంతో లయన్స్ ఇంటర్నేషనల్ 320డి ఆధ్వర్యంలో నిజామా బాద్‌లోని కమ్మ సంఘం కన్వెన్షన్ హాల్ నిర్వహించిన గురుపూ జోత్సవ కార్యక్రమంలో వట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టీవెన్ సన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయ్స్ క్లబ్ జోన్ చైర్మెన్ పెద్దన్న, జోన్ సెక్రెటరీ డిగంబర్‌రావు, లయన్స్ క్లబ్ చైర్మెన్ డాక్టర్ విద్యాసాగర్‌రావు, కార్యదర్శి కిషన్‌రావు, కమిటీ సభ్యులు మోహిన్, మధు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వీరన్న, సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుడు దత్తాత్రేయ కులకర్ణి

సన్మానించిన కాలనీ వాసులు

నవతెలంగాణ-మెదక్



జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దత్తాత్రేయ కులకర్ణి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎన్జీవై కాలనీ గౌరవ అధ్యక్షులు మాణిక్యం పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ఎన్జీవై కాలనీలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన దత్తాత్రేయ కులకర్ణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో వొడిదుడుకులు ఎదుర్కొంటూ, అందరి చేత మన్ననలు పొందిన ఉపాధ్యాయుడు దత్తాత్రేయ అని తెలిపారు. ఉపాధ్యాయునిగా మాత్రమే కాకుండా జిల్లాలో పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నర్సింగరావు, మురళి, వెంకటేష్ గౌడ్, సంతోష్ , శ్రీనివాస్, మల్లేష్, భూపతి గౌడ్, నవీన్ గౌడ్, రమేష్, బేతయ్య, వినయ్, రమేష్ గౌడ్, నరేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



రాబోయే శాసనసభ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మెదక్ డీఎస్పీ ఫణీందర్, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్రెడ్డి, సంగారెడ్డి డీఎస్పీ బాలాజీలు సూచించారు. శనివారం పెద్దశంకరంపేట ఠాణాలో అంతర్ జిల్లా ఎన్నికల నిర్వహణ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అల్లాదుర్గం సీఐ జార్జ్, జోగిపేట సీఐ నాగరాజు, నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, పేట ఎస్సై బాలరాజు, అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి, వట్పల్లి ఎస్సై కోటేశ్వరరావు, చిలిపిచెడ్ ఎస్సై షేక్ మహమూద్, రేగోడ్ ఎస్సై రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గోపాలమిత్ర పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీశైలం యాదవ్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలోని గోపాలమిత్ర కేంద్రంలో పనిచేయుటకు గోపాలమిత్ర పోస్టుకు ఆసక్తి గల అభ్యర్థులను దరఖాస్తు చేసుకోవాలని పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ మాచునూరి శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో గోపాలమిత్ర కేంద్రంలో గోపాలమిత్ర పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఈ గోపాలమిత్ర పోస్టుకు గోపాలమిత్ర కేంద్రం గ్రామ క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో స్థానికుడై ఉండాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వరకు వయసు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులు చేసుకోదలచిన వారు దరఖాస్తు ఫారంతో పాటు స్థానిక ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు అన్ని ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు జతపర్చి ఈ నెల 15వ తేదీ వరకు మెదక్‌లోని పశు ఘనాభివృద్ధి సంఘంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు ఉంటాయని గోపాలమిత్రగా ఎంపికైన వారికి రూ.11వేల వేతనం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఇబ్రహీంబాద్ గ్రామ గోపాలమిత్ర కేంద్ర పరిధిలోని గ్రామాల వారు దరఖాస్తు చేసుకోవాలని శ్రీశైలం యాదవ్ సూచించారు. ఈ విషయాన్ని నర్సాపూర్ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్‌కు వారు తెలియజేశారు.

ఘనంగా కాళోజి నారాయణాయ రావు జయంతి

నవతెలంగాణ-చేగుంట



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయూఎస్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకించాలని, మంచి ఎక్కడున్నా స్వాగతించాలని, అన్యాయం అణిచివేతలపై తిరుగుబాటు చేయాలని, తన వాదనలతో తెలంగాణేతరుల మనసులను గెలుచుకున్నార న్నారు. నాటి తెలంగాణ ఉద్యమంలో భాగంగా కాళోజీ నారాయణరావు ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే ప్రాంతం వదిలేవరకు తరమాలి, ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేస్తం అని నినాదాలు కాళోజి చేశారన్నారు. 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ పొందారన్నారు. తెలంగాణా ప్రభుత్వం అతని జన్మదినాన్ని తెలంగాణా బాషా దినోత్సవంగా ప్రకటించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శులు సురేందర్, ఆంజనేయులు, మండల అధ్యక్షప్రధాన కార్యదర్శిలు రావుల వెంకటేష్, బాల్ శెట్టి రేఖ, సుమతి, మధుసూదన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల ప్రతిష్టా కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, పంగవ్య స్థాపన, పాశన ధీక్షధారణ, యాగశాల ప్రవేశం, స్థాపన దేవత, ఆవాహనం, సాయంత్రం నాలుగు గంటల నుంచి జలవాదివాసం, అగ్ని ప్రతిష్ఠ తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యాక్రమాలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు భక్తులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. మూడు రోజులు జరిగే కార్యక్రమాలను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మద్యాహ్నం మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-పాపన్నపేట



పాపన్నపేట మండల పరిధిలోని కొడపాక గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న బేగరి ఊశయ్య శనివారం ఉదయం ఇంటి వద్ద కిందపడి మృతి చెందాడు. ఈ విషయమై స్థానిక నాయకులు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి సమాచారం అందచేశారు. ఎమ్మెల్యే స్పందించి తక్షణ సాయం కింద రూ.10 వేలను గ్రామ సర్పంచి సంగప్ప ద్వారా మృతుని భార్య సుజాతకు అందచేశారు. గ్రామపంచాయతీ తరఫున మరో రూ. 10 వేలను అందించారు. ఇదే గ్రామానికి చెందిన గుండారం రవి జీవనోపాధి కోసం గుమ్మడిదలకు వెళ్లారు. అక్కడ వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా శుక్రవారం అక్కడ వ్యవసాయ పనులకు వెళ్లి పొలం గట్టుపై నుంచి జారిపడి మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు. మృతుడి కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ. 10 వేలు గ్రామ సర్పంచి ద్వారా శనివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందచేశారు.

కాంగ్రెస్ నేతల్లారా ఖబడ్దార్

- దిష్టి బొమ్మలను దహనం చేయడం అవివేకం
- మంత్రి హరీశ్ రావును విమర్శిస్తే ప్రత్యక్ష దాడులకు వెనుకాడం

నవతెలంగాణ-మెదక్

ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత జరిగిన అభివృద్ధిని గుర్తించకుండా ఇష్టానుసారంగా బీఆర్ఎస్ నాయకులపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌లు హెచ్చరించారు. శనివారం మెదక్ రైస్ మిల్లర్స్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల జీవోలో ఏముందో తెలియకుండా సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిల దిష్టి బొమ్మలు దహనం చేయడం కాంగ్రెస్ నేతల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. మెదక్ మెడికల్ కళాశాల 2024 నుంచి తరగతులు ప్రారంభం అవుతుందని ప్రభుత్వం ఇచ్చిన జీవోలో స్పష్టంగా ఉందన్నారు. మెదక్ కంటే ముందు జీవో ఇచ్చిన జిల్లాల్లో మెడికల్ కళాశాలను ప్రారంభిస్తుంటే అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు కేసీఆర్, హరీష్ రావు, పద్మా దేవేందర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దహనం చేయడం సరికాదన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏమీ అభివృద్ధి చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. 2014కు ముందు ఉన్న పరిస్థితి ఇప్పటి పరిస్థితులను బేరీజు వేసుకోవాలన్నారు. గతంలో కరెంట్ సమస్యలు, ఎరువుల సమస్యలు, సాగు నీటి సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. 24 గంటల నాణ్యమైన కరెంట్, రైతు బంధు, రైతు భీమా వంటి ఎన్నో పథకాలను ప్రజలను చేరువ చేశారని తెలిపారు. వైద్యం విషయంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి చేసిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు గర్భిణీలు వెళ్ళకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవాలు చేయిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి ప్రభుత్వం చేస్తే అవగాహన లేని కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలతో బురద చల్లే విధంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ నేతలను తరిమి కొడతామని హెచ్చరించారు. 2024లో మెదక్ జిల్లాలో మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని, ఇప్పటికే భూసేకరణ, ఇతర పనులు పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ప్రభురెడ్డి ఉన్నారు.



అబద్ధపు హామీలపై 15న మెదక్ బంద్

- మెడికల్ కళాశాల అంశంలో మంత్రి, ఎమ్మెల్యే పచ్చి అబద్ధాలు
- బీఆర్ఎస్ అసమ్మతి నేతలు కలిసి రావాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ

నవతెలంగాణ - మెదక్

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు బూటకపు హామీలపై ఈనెల 15న మెదక్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం మెదక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని తొమ్మిది కొత్త జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలలను ఈనెల 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పాత మెదక్ జిల్లా మెడికల్ కళాశాల విషయంలో పచ్చి అబద్ధపు హామీలను ఇచ్చిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలను ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ సాక్షిగా మంత్రి హరీష్ రావు 2023 నుండి మెదక్ లో మెడికల్ కళాశాలను ప్రారంభిసామని ప్రకటించారన్నారు. ఆ విషయం నమ్మి మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మెదక్‌లో పాలాభిషకం చేశారని గుర్తుచేశారు. మంత్రి హరీష్ రావు పచ్చి అబద్ధాలు చెబుతూ మెదక్ ప్రజలను నిలువునా ముంచారని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలను మెదక్ నుండి సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. ఈ విషయంలో అన్ని వర్గాలను సంఘటిత పరిచి ఈనెల 15 న మెదక్ బంద్ కు నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈ ఆందోళనలకు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. అధికార బీఆర్ఎస్ పార్టీకిలోని అసమతి నేతలు మెదక్ అభివృద్ధి కోసం తమతో కలిసి రావాలని కోరారు. సిద్దిపేట నేతల చేతిలో మెదక్ బందీ అయిందని, మెదక్ ప్రజల ఆత్మగౌరవం కోసం సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్న శంకరంపేట్ మండల్ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీలు గొండ స్వామి, ప్రసాద్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్న శంకరంపేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మదూర్ నవీన్, జాకీర్ బాలరాజ్ గౌడ్, కోటిరాజు, మధు తారక్, శాలిపేట రాజు, శేరిపల్లి అనిల్, వెంకట్రావు పల్లి కిషన్ పాల్గొన్నారు.



గొల్ల కురుమల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- సబ్బండ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

గొల్ల కురుమల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఉత్తూలురు గ్రామంలో 7 యూనిట్లు టెన్కటి ఎనిమిది యూనిట్లు బద్దారం 9 యూనిట్లు మొత్తం 24 యూనిట్లను సంబంధించిన గొర్రె పిల్లలను లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు తీసుకువెళ్తున్నారన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడం కోసం సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. బడుగు బలహీన పేద వర్గాల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైసీపీ లక్ష్మి రమేష్, రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్ గొల్ల కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గంగారం, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, దత్తు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, నరేష్, శంకర్ గౌడ్. మాజీ ఎంపీపీ బాసడ రాజు. పున్నయ్య, శ్రీశైలం, దుర్గేష్, శ్రీను, పశు వైద్యశాల సిబ్బంది మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన మావురం నాగరాజు శుక్రవారం నాడు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని పార్టీ కార్యకర్తలు చేత అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ నసీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కన్వీనర్ ఆకుల బాలయ్య, మండల ఉపాధ్యక్షుడు దాత్రిక మారుతి, జీడి భూమా గౌడ్, పంజా పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రీమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 931 కేసులు పరిష్కారం చేసినట్లు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్‌అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు లోక్‌అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. పబ్లిక్ ప్రాసిక్యుటర్ శంకర్ అస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ విజయ సుధ బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, యామిని కోర్టు సిభ్బంది పోలీసు సిబ్బందివివిద బ్యాంక సిబంది తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే మొదటి చిన్నపిల్లల సామాగ్రి ఉత్పత్తి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)





భారత దేశంలోనే మొట్ట మొదటిగా చిన్న పిల్లలకు సంబంధించిన ఉత్పత్తును తయారు చేసే పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్టు పరిశ్రమ యజమాని క్రిష్టా సింఘాకొలి, హర్షవర్ధన్‌రెడ్డిలు తెలిపారు. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలో ఫోనిక్స్ ప్లాస్టోవేర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే విదంగా తమ ఉత్పత్తులను చేపడుతున్నట్టు తెలిపారు. వంద శాతం కెమికల్ రహిత ప్లాస్టిక్ వస్తువులను తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో చిన్న పిల్లలకు సంబంధించిన పాల పీకలు, పాల డబ్బాలు, చిన్న పిల్లలు ఆడుకునే ప్లాస్టిక్ వస్తువులను తయారు చేస్తున్నట్టు తెలిపారు. తమ పరిశ్రమ భారత దేశంలో మొట్టమొదటిదని యజమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌లు ముత్తు, అరున్ బెనర్జి, జానకిరామన్, నరేష్‌కుమార్, చైతన్యలతో పాటు పరిశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాగి జావ త్రాగడానికి విద్యార్థులకు గ్లాసుల పంపిణీ

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని పిల్లల్లో పోషకాహారలోప నివారణ కోసం ప్రతి మంగళ, గురు, శని వారాల్లో రాగి జావ పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ భారతి కోడె ఆదేశాల మేరకు పిల్లలు రాగి జావ త్రాగడానికి సులభంగా వుండేలా 65 స్టీల్ గ్లాసలను తూప్రాన్ పురపాలక పరిధిలో గల జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మండల ప్రాథమిక అల్లాపూర్ పాఠశాలకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ హైవే ప్రతినిధులు లక్ష్మణ్ రావు, ప్రవీణ్, చరణ్ కుమార్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను వాడడం వల్ల క్యాన్సర్ వంటి రోగాలు, ప్రకృతి కాలుష్యం అవుతుందన్నారు. కావున అందరు ప్లాస్టిక్‌ను నిషేధించాలని స్టీల్ సంబంధిత వస్తువులను మాత్రమే ఉపయోగించాలని తెలియజేశారు. అలాగే విద్యార్థుల కొరకు రెండు గ్రీన్ బోర్డ్‌లను జి.యం.ఆర్ హైవే ప్రతినిధులు పాఠశాలకు పంపిణీ చేయడం జరిగిందని ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం సంధ్యా రాణి, పద్మావతి, జి.యం.ఆర్ ఫౌండేషన్ వాలంటీర్స్ జ్యోతి, మధు, పోచలు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే బీసీలకు ప్రాధాన్యత

నవతెలంగాణ కొండపాక



తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాలుగా బీసీ కులాల అభివృద్ధికి కృషి చేశారని బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం రాయవరంలో శనివారం పోలేకరులతో ఆయన మాట్లాడారు. కొందరు రాజకీయ లబ్ది కోసం బీసీల నినాదం ఎత్తుకుంటున్నారని ఇది సరైనది కాదన్నారు. బీసీలలో అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత తెలంగాణ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. రాయవరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడిన బీసీ సంఘం నాయకుడు నారాయణను ఆయన పరామర్శించారు.

మాజీ సీఎం చంద్రబాబు నాయుడి అరెస్ట్ అక్రమం

టీడీపీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆంధ్రప్రదేశ్ సీఐడీ పోలీసులు నంద్యాల పట్టణంలో అక్రమంగా అరెస్ట్ చేశారని టీడీపీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడన్నారు. లేనిపోని అక్రమ కేసులు పెట్టి జగన్మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్ట్ చేయించారన్నారు. 40 కేసులలో ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయన అవినీతి కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబుపైన ఎలాంటి ఆధారాలు చూపకుండా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. సంబంధం లేని విషయంలో అక్రమ కేసులు నమోదు చేయడం, ఎఫ్ఐఆర్ కాపీలో పేరు లేని చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించడం జగన్ రెడ్డికే చెల్లుతుందన్నారు. వాస్తవాలను తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కూలిపోవడం ఖాయమన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

కాళోజీ ఆశయాలు కొనసాగిద్దాం

నవ తెలంగాణ -గజ్వేల్



కాళోజి జయంతి సందర్భంగా టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జోన్ కార్యాలయంలో కాళోజి జయంతి కార్యక్రమం నిర్వహించారు. శనివారం జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ మాట్లాడుతూ బతుకంతా తెలంగాణ కు ఇచ్చిన మహనీయుడు కాళోజి అని అన్నారు. కాళోజి రాజకీయ,సాంఘిక చైతన్యాల సమాహారం అని,తెలంగాణ జీవిత చలన శీలి,నిజాం నిరంకుశ పాలన పై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి అని, అన్నీ భాషలు నేర్చుకో,కానీ మాతృభాషను మాత్రం తప్పకుండా నేర్చుకో అని చెప్పిన కాళోజి తెలంగాణ యాసను,భాషను ప్రాచుర్యంలోకి తెచ్చారన్నారు. అన్నపు రాశులు ఒక.చోట,ఆకలి చావులు ఒక చోట,అంటూ బడుగు,బలహీన వర్గాలకు బాసటగా,భుస్వామ్య వాదాన్ని తిరస్కరించిన ప్రజావాది, పౌర హక్కులకె కాదు,సమాజంలో ఏ దారుణం జరిగినా ఖండించడం లో ఆయన ముందున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, పూర్వ అధ్యక్షులు రాంచంద్రం, వర్గల్ మండల అధ్యక్షులు పర్వతం నర్సయ్య, గజ్వేల్,దౌల్తాబాద్ మండలాల ప్రధాన కార్యదర్శులు పర్వతం నర్సయ్య, మాచపురం యాదయ్య జిల్లా కౌన్సిలర్లు పంబాల ఎల్లయ్య,దమ్మని మల్లయ్య,మార్కుక్,జగదేవ్ పూర్ మండలాల నాయకులు వేముల మల్లేశం, మల్కగళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక పరివర్తన పాదయాత్ర

నవ తెలంగాణ -గజ్వేల్



దుబ్బాక నియోజకవర్గం లో మెదలయ్యే సామాజిక పరివర్తన పాదయాత్రను రాయపోల్ మండల్ బేగంపేట్ అంబేద్కర్ విగ్రహం నుండి సినియర్ జర్నలిస్ట్ మల్లేపల్లి లక్ష్మయ్య జెండా ఊపి పారంబిస్తారని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణులు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ పాదయాత్ర రైతు కూలీలు,ఉపాధి కూలీలు,నిరుద్యోగ యువత, కార్మికలకులు,గ్రామలాలో సామాజిక పరిస్థితిలను తెలుసుకొవడానికి రాయపోల్, దౌల్తాబాద్, తొగుట, మిరుదొడ్డి, దుబ్బాక మండలాల మిదుగా 76 గ్రామాలలో పర్యటించడం జరుగుతుందన్నారు. పాదయాత్ర లో దళిత,బడుగు బలహీన వర్గాల వారందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

శాంతినికేతన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కృష్ణాష్టమి సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు, కృష్ణుడు, సత్యభామ, గొల్లభామల పాత్రధారణతో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మోర అంజయ్య మాట్లాడుతూ పిల్లల్లో భక్తి భావం పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి గురై పాడి గేదె మృతి

నవతెలంగాణ-కొమురవెల్లి



మండలంలోని గురువన్న పేట గ్రామంలో విద్యుత్ ఘతానికి గురై పాడిగేదే శనివారం మృతి చెందింది. గ్రామానికి చెందిన తేలు చంద్రం గేదె మేతకు వెళ్లి సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు తగిలి గేదె మృతి చెందిందని దీంతో తీవ్ర నష్టం కలిగిందని బాధితుడు తెలిపారు. అధికారులకు విషయం తెలియడంతో ఘటనా స్థలానికి చేరుకొని నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాధిత కుటుంబం తెలిపింది

మల్లన్న ఆలయ నిత్యాన్నదాన సత్రం వద్ద దుర్వాసన

నవ తెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జున స్వామి నిత్యాన్నదాన సత్రం వద్ద దుర్వాసన వెదజల్లుతోంది. నిత్యం వందల సంఖ్యలో భక్తులకు భోజన సౌకర్యం కల్పిస్తున్న ఆలయసత్రం పక్కనే పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పందులు కూడా అక్కడే తిరిగి మలవిసర్జన చేస్తున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల భక్తులకు గృహ సముదాయాల్లో నివసించే కుటుంబాలతో పాటు పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లే ప్రజలు అక్కడ వెలువడే దుర్గంధంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవ తెలంగాణ-జగదేవపూర్



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జగదేవపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూర్ పల్లి మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన కుక్కల పెద్దులు (44) శనివారం సాయంత్రం జగదేవపూర్ కూరగాయల సంతకు వచ్చాడు. కూరగాయలు తీసుకొని తిరిగి ఇంటికి తిరిగి వెళ్లే సమయంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పుష్ప ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అగ్గిపుల్లలతో కాళోజీ చిత్రం

- చిత్రాన్ని ఆవిష్కరించిన రామకోటి రామరాజు



నవతెలంగాణ-గజ్వేల్

పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ 109వ జయంతిని పురస్కరించుకుని అద్భుత కళతో కాళోజీ చిత్రాన్ని అగ్గిపుల్లలను ఉపయోగించి అద్భుతంగా చిత్రించారు. శనివారం రామకోటి కార్యాలయంలో 5 అడుగుల పొడవుతో కాళోజీ చిత్రాన్ని చిత్రించి ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి. తన కవిత్వం స్వరాష్ట్ర ఆకాంక్షలను రగిలించిన ప్రజాకవి కాళోజీ అన్నారు. అక్షర రూపం దాల్చింది ఓ సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ చైతన్యాన్ని చక్కగా చెప్పిన ప్రజాకవి కాళోజీ అన్నారు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలు మర్చిపోలేనివన్నారు. తెలుగు భాష దినోత్సవ మూల కారకులు కాళోజీ అన్నారు.

మోటార్ స్టార్టర్లు, ఫ్యూజులు అపహరణ

- దాచారంలో వెలుగులోకి వచ్చిన సంఘటన



నవతెలంగాణ-బెజ్జంకి

రైతులు వ్యవసాయ సాగుకు వినియోగించే విద్యుత్ మోటార్ స్టార్టర్లు, విద్యుత్ సరఫరా ఫ్యూజులు అపహరణకు గురైనట్టు శనివారం గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటన మండల పరిధిలోని దాచారం గ్రామంలో శుక్రవారం జరిగినట్టు సమాచారం. గ్రామానికి చెందిన రైతులు ఇరుమల్ల అంజయ్య, బొడిగే అంజయ్యల వ్యవసాయ సాగు బావుల వద్ద మోటార్ స్టార్టర్లు, ఫ్యూజులు అపహరణకు గురైన సంఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. అపహరణకు గురైన సంఘటనపై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని గ్రామంలోని రైతులు విజ్ఞప్తి చేశారు.

ఖాళీగా ఉన్న పోస్టులన్నింటితో మెగా డీఎస్సీ వేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నింటితో మెగా డీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వం వేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి దరిపల్లీ చంద్రం డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 23 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 5089 పోస్టులు విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. అనేక మంది టెట్ అర్హత సాధించిన వారు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక సబ్జెక్టుల పోస్టులు ఉపాధ్యాయులు లేక ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. పాఠశాలలో సరిపడే ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసి, కార్పొరేట్ విద్యా వ్యవస్థను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, మెగా డీఎస్సీ వేయాలని, లేని ఎడల ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు బడేకొల్ రాకేష్ యాదవ్, నాయకులు రాకేష్, పవన్, సంతోష్ తదితులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో బొడ్రాయి పండుగ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో బొడ్రాయి పండుగ, పోచమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ధర్మ యుద్ధం ధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సెప్టెంబర్11న జిల్లాలో ధర్మ సమాజ్ పార్టీ చేపట్టిన ధర్మ యుద్ధం ధర్నాను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు బోయిని సదన్ కోరారు. శనివారం హుస్నాబాద్ పట్టణ బీసీ, ఎస్సీ, ఎస్టీ కులసంఘాల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చింది కానీ ఈ దేశంలో సబ్బండ కులాలకు స్వాతంత్ర్యం రాలేదన్నారు. అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే బహుజనుల బతుకులు మారతాయనుకుంటే ప్రత్యేక రాష్ట్ర ఫలితాలు మొత్తం వెలమ, రెడ్డి, కమ్మలు మాత్రమే అనుభవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, సామాజిక విశ్లేషకులు వడ్డేపల్లి మల్లేశం, వైద్యం సుధాకర్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కొత్తపల్లి సత్యనారాయణ, గూడూరు భూమయ్య, మాలోతు లచ్చిరామ్ నాయక్, దండ బోయిన కొమురెల్లి, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బిక్షు, అక్కనపేట మండల అధ్యక్షుడు వొద్దిరల సతీష్ మహరాజ్, కొహెడ మండల అధ్యక్షుడు కట్ల అంజిబాబు, చిగురుమామిడి మండల నాయకులు నవీన్, సురేష్‌లు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన శనిగారి బాలయ్య భార్య అంజమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ శనివారం మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపి, మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రూ.5 వేల ఆర్థిక సాయంతోపాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

మాత శిశువుల సంరక్షణకు సీఎం కేసీఆర్ కృషి

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో మాతా శిశువుల సంరక్షణకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్త అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గర్భిణీ స్త్రీల కోసం న్యూట్రిషన్ కిట్, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పించే మాతా శిశువుల మరణాల రేటు తగ్గించడం జరుగుతుందన్నారు. నగరాలకు దీటుగా గజ్వేల్ పట్టణంలో వంద పడకల మాత శిశు రక్షణ ఆసుపత్రిని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకోబోతున్నామన్నారు. ఈ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు ఎలాంటి రోగాలనైనా చికిత్సలు చేసే వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మాతా శిశువుల సంరక్షణకు సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జాకియోద్దీన్ స్థానిక కౌన్సిలర్లు బొగ్గుల చందు బబ్బురి రజిత గౌడ్ ఉప్పల మెట్టయ్య భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, బీఆర్ఎస్ నాయకులు శివకుమార్‌లు పాల్గొన్నారు.

రెవిన్యూ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన హెచ్‌హెచ్‌పిలు



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డిని శనివారం సిద్దిపేటలోని హెూటల్ మినర్వల్ లో హెచ్ హెచ్ పిలు కలిశారు. కలెక్టర్ ఆఫీసు, ఆర్డీఓ ఆఫీసులలో పని చేస్తున్న టెక్నికల్ మేనేజర్ (హెచ్.హెచ్.పి)లు గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగాలు రెగ్యులరైజ్ అయ్యేలా కృషి చేస్తానని రాష్ట్ర అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఏ.ఆర్.రహమన్, ప్రధాన కార్యదర్శి రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిని కలిసిన మంజులరెడ్డి



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్ : బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డిని శనివారం కరీంనగర్‌లోని నివాసంలో బీజేపీ, హుస్నాబాద్ నియోజకవర్గం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే బీజేపీలో చేరిన మంజుల రెడ్డి నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి విజయపాల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, మంజులక్క యువసేన సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ యాస, భాషలకు పట్టం గట్టిన కాళోజీ

నవతెలంగాణ-సిద్దిపేట

పుట్టుక నీది, చావు నీది బతకంతా దేశానిదని ఎలుగెత్తి చాటిన గొప్ప కవి కాళోజీ నారాయణరావు అని ప్రముఖ బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం అన్నారు. కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాస భాషకు పట్టం గట్టిన కాళోజీ నారాయణ రావు చిరస్మరణీయులన్నారు. కవి మిట్టపల్లి పరశురాములు మాట్లాడుతూ ప్రతి విషయాన్ని సూటిగా కవిత రూపంలో సంధించిన కాళోజి మనకు ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో కవులు బస్వరాజ్ కుమార్, కోణం పర్శరాములు, శ్రీచరణ్ సాయిదాస్, కేసుగారి రాములు, బెజుగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

కాళోజీ జయంతి సందర్భంగా శనివారం చేర్యాల మండల కేంద్రంలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సునిత ఆధ్వర్యంలో కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ చేసిన సేవలను స్మరిస్తూ కవితలు, ఉపన్యాసాలు, పాటలతో విద్యార్థులు, అధ్యాపకులు అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తేజస్వి, అధ్యాపకులు గీత, ఉమాదేవి, శోభారాణి, రిజ్వానా, నాగలత,



వరలక్ష్మి, వనజ, సుహాసిని, వందన, జయంతి, అనురాధ, విజృంభణ, సృజన, మమత, చైతన్య, ప్రత్యూష, సత్యవతి, ప్రసన్న , ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజాకవి అని ఉద్యమ సమయంలో వారి కవితలు ప్రజల్లోకి వెళ్లాయని, తద్వారా తెలంగాణ ఉద్యమం మరింత బలోపేతం అయిందన్నారు. వారిని తెలంగాణ సమాజం మరువదని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత



ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీ ఉద్దీన్, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, బబ్బురి రజిత గౌడ్, తలకొక్కుల భాగ్య లక్ష్మి దుర్గ ప్రసాద్, పంబాల అర్చన శివ కుమార్, బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబెర్ ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని సీవీ రామన్ ఇ/మీ ఉన్నత పాఠశాలలో శ్రీ కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భాష ఔన్నత్యాన్ని కాపాడడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ కాయిత నారాయణ రెడ్డి అన్నారు. తెలంగాణలో గొప్ప సాహిత్య సేవ చేసిన వారిని స్మరించుకో





వడం ముదవాహమని, శ్రీ కాళోజి నారాయణ రావు తెలుగు భాష సాహిత్యానికి చేసిన కృషి మరువలేనిదన్నారు. కాళోజీ ఎప్పుడూ కూడా బ్రతుకంతా దేశం కోసం, ప్రజల కోసమే పని చేశారన్నారు. ఉద్యమ జీవిగా బ్రతికిన కవి శిరోమణిగా చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జూటా మాటలకు దుబ్బాక ప్రజలు మోస పోవొద్దు



నవతెలంగాణ-తొగుట

రాబోయే ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు జూటమాటలకు మోసపోవద్దని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. సోమవారం దుబ్బాకలో బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన బీసీ బంధుకు సంబంధించి నియోజకవర్గ స్థాయిలో (చేగుంట, నార్సింగి మండలాల మినహా) 245 మంది లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కుల వృత్తులకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. 60 ఏళ్ల సమైక్యాంధ్ర పాలనలో కుల వృత్తుల వారిని పాలకులు ఆదుకోలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ చొరవతో నేడు బీసీ బంధు కార్యక్రమం అమలు చేయడం శుభపరిణామమన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలు అమలు చేయడం లేదని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం ఇక్కడ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. దళితుల ఉద్ధరణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు కార్యక్రమంను అమలు చేయడం గొప్ప విషయమన్నారు. దళిత బంధు, బీసీ బంధు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రక్రియ విడతలవారీగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజ రాధాకృష్ణ శర్మ, తొగుట ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్య క్షులు గోవర్దన్, రైతుబంధు మండల అధ్యక్షులు భోదనం కనుకయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు జీడిపల్లి రామ్ రెడ్డి, అన్ని గ్రామాల సర్పం చులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఎమ్మెల్యే టిక్కెట్‌కు నందన్ గౌడ్ దరఖాస్తు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నాచారం గ్రామానికి చెందిన పూదరి నందన్ గౌడ్ గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్టు కోసం దరఖాస్తు చేశారు. శనివారం రోజున భారీగా బీజేపీ కార్యకర్తలతో వెళ్ళి దరఖాస్తును సమర్పించారు. నందన్ గౌడ్ బీజేపీ అధికార ప్రతినిధిగా ఉంటూ సిద్దిపేట జిల్లావ్యాప్తంగా బీజేపీని బలోపేతం చేశారు. ఎమ్మెల్యే టిక్కెట్టు తనకే ఇస్తారనే నమ్మకం ఉన్నదన్నారు. గజ్వేల్ ప్రజలు తనను ఆశీర్వదిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేసా

నవతెలంగాణ- గజ్వేల్

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గజ్వేల్ నియోజకవర్గ రూపురేఖలు మార్చడానికి కృషి చేస్తానని బీజేపీ నాయకుడు పూదరి నందన్ గౌడ్ అన్నారు. బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఖబ్జాకోరల్లో నుంచి గజ్వేల్‌కు విముక్తి చేస్తామన్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. మల్లన్న సాగర్ వాసులను మోసం చేసిన రాష్ట్ర సర్కారును తరిమికొట్టాలన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, యువ శక్తి సత్తా చూపుతానని ఆయన పేర్కొన్నారు. యువతకు ఉపాధి అనే బలమైన లక్ష్యంతో నియోజక వర్గ సమూల మార్పులతో కూడిన అభివృద్ధికై గజ్వేల్ నియోజకవర్గ రూపురేఖలు మార్చడానికై అవకాశం ఇస్తే కృషి చేస్తానన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవ తెలంగాణ- గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం గజ్వేల్ పట్టణంలో అందని ద్రాక్షలా మారిందని సీ ఇ టీ యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య విమర్శించారు. 'గజ్వేల్ మండలంలో మూ డు దఫాలుగా సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపికల్లో అవకతవకలు జరిగాయి. అనర్హుల పేర్లు జాబితాలో ఎక్కించడం జరిగింది. 30 ఏళ్లుగా స్థానికంగా నివాసం చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిన్న షాపు కార్మికులకు, పేదలకు జాబితాలో చోటు లభించ లేదు. 1550 మంది ఎంపిక చేసి వాటిలో నుండి 1100 మంది డ్రా తీసిన ఎక్కువమంది సొంత ఇల్లు ఉన్న, భూములు కలిగిన వారికి మాత్రమే లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. స్థానికంగా కనీసం గుర్తింపు కార్డు లేని వారిని, చనిపోయిన వారి పేర్లు కూడా జాబితాలో వచ్చాయంటే సర్వే ఏ విధంగా చేశారో తెలుస్తుంది. సుమారు 400 మందికి పైగా అనర్హుల జాబితా ఉంది. వాటిని వెంటనే తొలగించాలి. గత ప్రభుత్వం ఇచ్చిన పట్టా సర్టిఫికెట్లు మొత్తం రద్దు చేసిన ప్రభుత్వం 5 వేల మందికి ఇల్లు ఇస్తానని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదు. వచ్చిన ఆదాయం నుంచి 40 నుండి 50 శాతం ఇంటిదగ్గర చెల్లిస్తున్నా కుటుంబాలు గడవని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రకటించిన పథకం గజ్వేల్ పట్టణ వాసులకు మాత్రం అమలు చేయడం లేదు. స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి' అని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ నాయకులు నర్సింలు పద్మ పాల్గొన్నారు.

ఆ పేర్లలలో నా పేరు ఉంది

- కాంగ్రెస్ పార్టీలో..టికెట్ ఉత్కంఠ
- 4 నియోజక వర్గాలు 34 మంది ఆశావాహులు

నవతెలంగాణ-సిద్దిపేట

ఆ పేర్లలో నా పేరు ఉంది... నాకే అధిష్టానం పిలుపుతో టికెట్ వస్తుంది... నేనే బరిలో ఉంటాను అంటూ కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్‌ను ఆశిస్తున్న నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా టికెట్‌ను ఆశిస్తున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులు వచ్చిన వారి నుంచి స్క్రీనింగ్ చేసి ముగ్గురిని ఎంపిక చేస్తున్నారు. వారిలో ఒకరికి పార్టీ బీఫామ్ వచ్చే అవకాశం ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎవరనేది తేలింది. ఇక ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ టికెట్‌లు ఎవరిని వరించనున్నాయో మరికొన్ని రోజుల్లో తేలనుంది. టికెట్‌లకై కాంగ్రెస్ పెద్దలు స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో సుమారు 34 మంది కాంగ్రెస్ ఆశావహులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. అన్ని నియోజకవర్గాల్లోనూ టికెట్లకై పోటీ నెలకొంది. ఎక్కువగా సిద్దిపేట నియోజకవర్గం నుంచి ఆశావాహులు దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుల ప్రక్రియ ముగియడంతో వడపోతపై కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించి ముగ్గురు పేర్లను స్క్రీనింగ్ చేసి అధిష్టానానికి సూచించనున్నారు. ఎక్కువగా పోటీ ఉండే నియోజకవర్గాల అభ్యర్థులను చివరి వరకు ఆపే అవకాశాలు ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అత్యధికంగా 15 మంది దరఖాస్తు చేసుకున్నారు. గజ్వేల్ నియోజక వర్గంలో 8 మంది దరఖాస్తు చేసుకోన్నారు. దుబ్బాక నియోజక వర్గంలో టికెట్ కోసం ఐదుగురు దరఖాస్తు చేసుకున్నారు. హుస్నాబాద్ నియోజక వర్గం నుంచి ఆరుగురు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. టికెట్‌ను ఆశిస్తున్న వారందరూ కూడా రాష్ట్రస్థాయిలో ఉన్న నాయకులను ప్రతిరోజు కలుస్తూ, స్క్రీనింగ్ కమిటీ తయారు చేసే లిస్టులో తమ పేరు ఉండే విధంగా చూడాలని, తమకు సహకరించాలని గాంధీభవన్ చుట్టూ తిరుగుతున్నట్లు సమాచారం. ఇదిలాఉండగా ఆయా నియోజకవర్గాల్లో ప్రజా ఆకర్షణ, ప్రత్యర్థులను ఎదుర్కొనే సత్తా ఏ నేతకు ఉంది, ఆర్థిక, అంగబలం ఎవరికి ఉన్నాయి, సర్వేలు ఎవరికి అనుకూలంగా వచ్చాయో వాటి ఆధారంగా కాంగ్రెస్ అధిష్టానం వడపోత చేపడుతున్నట్లు తెలిసింది. ఎవరికైతే టికెట్ రాదో వారిని కాంగ్రెస్ పెద్దలు బుజ్జగించే పనిలో పడినట్లు తెలిసింది. అదే సమయంలో కాంగ్రెస్ అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపనుందో దరఖాస్తు చేసుకున్న ఆశావహుల్లోనే కాకుండా పార్టీ శ్రేణుల్లో సైతం ఉత్కంఠ నెలకొంటుంది.

గజ్వేల్ నుంచి ఈటెలకు అవకాశం ఇవ్వాలి



నవతెలంగాణ-గజ్వేల్

భారతీయ జనతా పార్టీ గజ్వేల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌కు అవకాశం కల్పించాలని దరకాస్తు పెట్టిన గజ్వేల్ బీజేపీ నేత బండారు మహేష్ కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబందించి ప్రతి అసెంబ్లీకి అభ్యర్థుల కోసం దరఖాస్తులు తీసుకుంటున్న సందర్భంగా శనివారం బీజేపీ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌కు అవకాశం కల్పించాలని కోరుతూ ధరకాస్తు పెట్టినట్లు తెలిపారు. నీళ్ళు నిధులు నియామకాలు అనే పునాది మీద సుమారు 1400 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకుంటే తెలంగాణ ఏర్పడితే, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కేవలం ఒకే కుటుంబం కల్వకుంట్ల కుటుంబం పాలు అయిందన్నారు. తెలంగాణను ఒక నియంతలా పాలిస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజలు రెండు సార్లు అధికారం ఇచ్చి రాష్టానికి ముఖ్యమంత్రిని చేస్తే ఏనాడూ గజ్వేల్ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈటెల రాజేందర్ గజ్వేల్‌లో కేసీఆర్ పైన పోటీ చేస్తానని ప్రకటించడంతో గజ్వేల్ ప్రజలకు కొండంత దైర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గజ్వేల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు గజ్వేల్, కొండపాకర, జగదేవపూర్, మర్కుక్ మండలాల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, మన్నే శశిధర్ రెడ్డి, కోదండం శ్రీనివాస్ రెడ్డి, రమేష్‌లు, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ అశోక్ సతీష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం కమనీయం

- అంగరంగ వైభవంగా బాట లక్ష్మీ నరసింహా స్వామి కల్యాణం
- హాజరైన మర్కుక్ జడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మర్కుక్

శ్రావణ మహోత్సవంలో భాగంగా శనివారం ఉ.11 గం.లకు మండలంలో గణేష్ పల్లి గ్రామ శివారులో గల శ్రీబాట లక్ష్మీనారసింహస్వామి వారి శాంతి కళ్యాణము అంగ రంగ వైభవంగా, కనుల విందుగా జరిగింది. ఆలయంలో ఉళగం, సుప్రభాతసేవ, తిరువారాధన, బాలభోగము, ఆవాహిత దేవతార్చన హవనం, శ్రీలక్ష్మీనారసింహస్వామి వారి దివ్య సహస్రనామస్తో, మూలమంత్రపావనము, మహా పూర్ణాహుతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ, మహాదాశీర్వచనము. అన్నసమారాధన. రథోత్సవము (ఊరేగింపు గుడి చుట్టూ) ధ్వజ అవరోహణము, ఏకాంత సేవ, తీర్థ ప్రసాద వితరణ, భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం దంపతులు, పుష్ప నీల-రాజు, నవనీత కొత్తూరు నవనీత-నవీన్ కుమార్, కొత్తూరు శశాంక-హరినాథ్, కల్యాణి-శ్రవణ్‌ల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గణేష్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు,



ఎంపీటీసి గోలి నరేందర్, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మోహన్ పంతులు, మధవ్, మధు పంతులు, శ్రీనివాస్, సతీష్, మణికంఠ, శ్రీధర్, రవితేజ, ఉప సర్పంచులు మహేశ్, కొండల్ రెడ్డి, మాజీ, బీఆర్ఎస్ గణేష్ పల్లి నాయకులు పుట్ట రామరాజు, చికోటి లక్ష్మణ్, నాగరాజ, కర్ణాకర్, హరికృష్ణ, శ్రీనివాస్, పుట్ట జయరాములు, పుట్ట భీమరాజు, బొగ్గుల అభిలాష్, కర్ణాకర్, పుట్ట అమర్, చీకోటి కనకయ్య, మహేష్, తదితరులున్నారు.

జెడ్పీటీసీ ఆధ్వర్యంలో అన్నదానం

మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామంలో గల బాట లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బిఎల్ఓ ద్వారా క్షేత్ర పరిశీలన చేయించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఓటరు నమోదు కొరకు చేసుకున్న దరఖాస్తులను ఆన్లైన్లో పరిశీలించి బీఎల్ఓల ద్వారా క్షేత్ర పరిశీలన చేయించాలని జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ గరిమా అగ్రవాల్ తహసీల్దార్‌లకు సూచించారు. రానున్న శాసనసభ ఎన్నికల ప్రిపరేషన్‌లో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసీల్దార్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ నమోదుకోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సోమవారం నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా ఇంటింటి పరిశీలన పూర్తి చేయించాలన్నారు. పర్మినెంట్ అడ్రస్ మార్పు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, నూతనంగా పేర్లు నమోదు చేసుకున్న వారి వివరాలను లిస్టులో చేర్చుటకు, ఇతర అంశాలలో చేసుకున్న దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి వివరాలను పొందుపరచాలన్నారు.

నాకు అవకాశం ఇవ్వండి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తన మద్దతుదారులతో, బీజేపీ అభిమానులు, శ్రేణులతో హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

ఘనంగా పీఏసీఎస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అవరణ వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్ తన్నీరు శరత్ రావు జన్మదిన వేడుకలను ఆయన అనుచరులు, యువత శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మాజీ ఏఎంసీ చైర్మెన్ అక్కరవేణీ పోచయ్య, స్థానిక యువత పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా నెమళ్ల మృతి




నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామంలోని సరోత్తమరావు అని రైతు మామిడి తోటలో నెమళ్లు శనివారం మృతి చెందాయని గ్రామస్తులు మీడియాకు తెలిపారు. ఇదే విషయమై ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందిస్తే కనీసం స్పందించలేదు. ఇందులో ఒక నెమలి కాస్త ప్రాణాలతో ఉండడంతో అధికారులకు సమాచారం అందించారు. అధికారులు పట్టించుకోకపోగా పొంతనలేని సమాధానం చెప్పారు. దీంతో ఆ నెమలి కూడా కొన్ని గంటల పాటు ప్రాణాలతో పోరాడి మరణించిందని గ్రామస్తులన్నారు. మరి ఈ నెమళ్లను ఎవరైనా వేటాడారా లేదంటే వాటికవే అనారోగ్యం బారిన పడి మరణించయా అనేది అర్థం కావడం లేదని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. మరి దీనిపై జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



నవతెలంగాణ-తొగుట

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.లింగంను సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు శనివారం సన్మానించారు. ఎస్ఐకి మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కుంభం రగోతం రెడ్డి,మంగ నర్సింలు, మాధవ రెడ్డి గారి చంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ డైరె క్టర్ మద్యాల కిరణ్ కుమార్ రెడ్డి,చిప్ప నర్సింలు, యువజన నాయకుడు కోల శ్రీనివాస్ గౌడ్ తది తరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఫిట్‌నెస్ కోసం జిమ్‌లకు యువత క్యూ

- ఆరోగ్య పరిరక్షణకు జిమ్‌లే మార్గం
- ఎద్ద ఎత్తున వెలిసిన వ్యాయమ కేంద్రాలు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మారుతున్న కాలానికి అనుగుణంగా అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం బిజీ లైఫ్‌లో మనుషులు తీసుకునే ఆహారపు అలవాట్లు. అనేక రకాలైన వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైరల్ ఫీవర్, మలేరియా, డెంగీ, ప్లేట్‌లెట్స్ పడిపోవడం వంటి జబ్బులతో ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. ఉబకాయం, రక్తపోటు, మధుమేహం, గుండె వ్యాధులు విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయి. శరీరానికి సరైన వ్యాయామం లేక పోవడం వల్లే ఇందుకు కారణం అని వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ వారికున్న అనుకూలతను బట్టి వ్యాయామానికి సమయం కేటాయించాల్సిన అవసరం ఉంది.

జిమ్ లేదా యోగా తప్పనిసరి

ఆరోగ్య పరిరక్షణకు చికిత్స, మందుల వాడకానికే పరిమితం కాకుండా వాకింగ్, జాగింగ్‌తో పాటు జిమ్, యోగా ఇతర మానసిక, శారీరక అలసటకు సంబంధించిన వ్యాయామాలు చేస్తూ పుష్టికరమైన సంతులిత ఆహారం, పండ్లు, పండ్ల రసాలు తదితర పదార్థాలు సమపాళ్లలో తీసుకుంటే ఎటువంటి ప్రాణాంతక వ్యాధులు, జబ్బులకైనా చెక్ పెట్టవచ్చనేది వైద్యులు, వ్యాయామ నిపుణుల అభిప్రాయం. వ్యాయామ కేంద్రాలు విస్తరిస్తుండటంతో ఫిట్‌నెస్ పరికరాల వ్యాపారానికి డిమాండ్ పెరిగింది. గతంలో ఫిట్‌నెస్ పరికరాలను సుదూర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చేవారు. ప్రస్తుతం పరికరాల తయారీ స్థానికంగానే అందుబాటులోకి రావడంతో ఫిట్‌నెస్ సెంటర్లతోపాటు వ్యక్తిగతంగా కొనుగోలు చేసి ఆరోగ్యాన్ని సంరక్షించుకునేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వ్యాయామానికి ఉపయోగించే పరికరాల్లో హెూంజిమ్, మల్టీజి మ్, అబ్‌డామినల్, జాగర్స్, డంబెల్స్, ఏబీ ఎక్సర్‌సైజ్, లిఫ్ట్‌క్రాస్ ట్రైనర్, సీఆర్‌టీ ట్రాక్, ట్రెడ్‌మెట్, జియానసైక్ బాల్స్ వంటివి ఉన్నాయి.

ఫిట్‌నెస్ కోసం జిమ్ సెంటర్లకు..

కుర్రకారు సిక్స్‌ప్యాక్, పర్‌ఫెక్టు బాడీలతో వెర్రెత్తించాలనే ఆసక్తితో జిమ్‌లు, ఫిట్‌నెస్ సెంటర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. యువత ఉత్సాహానికి అనుగుణంగా వ్యాయామ కేంద్రాలూ పెరిగాయి. శరీరాకృతికి అనువైన ఫిట్‌నెస్ పరికరాల వినియోగం పెరిగింది. ఉమ్మడి జిల్లాలోని పట్టణాల్లో జిమ్ సెంటర్లు వెలిశాయి. యువత అభిరుచులకు అనుగుణంగా అధునాతనమైన పరికరాలతో అక్కడ వ్యాయామం చేస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామంతోపాటు పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలి.

మేము సైతం అంటున్న మహిళలు

ఆరోగ్యం, శరీరాకృతి, నిత్య వ్యాయామానికి సంబంధించి మహిళలు మేముసైతం అంటూ పురుషులతో సమానంగా జిమ్ సెంటర్లను వినియోగించుకుంటున్నారు. వారి ఆసక్తి అనుగుణంగా జిల్లాలో మహిళల కోసం ప్రత్యేక జిమ్‌లు ఏర్పాటయ్యాయి. పేరుగాంచిన వ్యాయామ కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తూ మహిళా కోచ్‌ల ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నారు. శరీర బరువును క్రమపద్ధతిలో పాటించడం, అలసట నుంచి సేద తీరడం, అందమైన శరీరాకృతి కోసం ఈ జిమ్ముల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. అబ్డామిన్ తదితర ఎక్సర్‌సైజులతో పొట్ట భాగాలను నియంత్రణలో పెట్టుకోవడానికి, అధిక బరువు, లావులను తగ్గించుకునేందుకు మహిళలు ఎక్కువగా ఈ జిమ్‌లకు రావడం గమనార్హం.



ఉల్లాసంగా..



ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం గంట సేపు జిమ్ చేయడం ద్వారా రోజంతా ఫిజికల్ ఫిట్‌గా ఉండటంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటుంది. జిమ్ చేయకముందు కంటే ఇప్పుడు చాలా వ్యత్యాసం ఉంది. మాకు ప్రత్యేకంగా జిమ్ లో శిక్షణ ఇస్తారు.

ఫిజికల్ ఫిట్ నెస్ కోసం..



గత రెండు సంవత్సరాలుగా ఫిజికల్ ఫిట్ నెస్ కోసం జిమ్ చేస్తున్నా. ప్రతి రోజు జిమ్ చేయడం వల్ల కాస్త ఆరోగ్య రిత్యా మంచి ఫలితాలు వస్తున్నాయి. కావున ప్రతి రోజూ జిమ్ చేస్తే మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇక్కడ అన్ని జిమ్ పరికరాలు బాగున్నాయి. జిమ్ చేయడం తో పాటు ఆహార నియమాలు కూడా మార్చుకున్నాం..

ఆరోగ్యంగా ఉండొచ్చు



ప్రతి రోజు ఒక గంట సేపు జిమ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇక్కడ జిమ్ లో ప్రతి ఒక్క ఎక్విప్ మెంట్ ఉంటుంది. చాలా రోజు లుగా జిమ్ ట్రైనింగ్ ఇస్తున్న. జిమ్ చేస్తే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు.

చైర్మన్ కమీషన్ల కక్కుర్తితోనే నాణ్యతలేని నిర్మాణాలు

- పాకశాల నిర్మిస్తానని భక్తులకు శఠగోపం
- ఆలయ ఉద్యోగులపై దౌర్జన్యం ఎందుకు?
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

మల్లన్న ఆలయ చైర్మన్ కమీషన్లకు కక్కుర్తి పడడంతోనే 55 గదులను కాంట్రాక్టర్ నాణ్యతా లేకుండా నిర్మిస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి 55 గదుల నిర్మాణ సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ ఆలయం వద్ద నిజాయితీతో పని చేయాల్సిన చైర్మన్ ప్రతి పనిలో కమిషన్లకు కక్కుర్తి పడడంతో కాంట్రాక్టర్లు నిర్మాణాలను నాణ్యతా లోపంగా నిర్మిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. 55 గదుల నిర్మాణం ఏళ్లుగా కొనసాగుతుందని చెప్పారు. చైర్మన్ కు కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ పనుల మీద లేదని ఆయన పదవీకాలంలో ఒక్క వసతి గృహం కూడా అందుబాటులోకి రాలేదని ఎండగట్టారు. గుట్టపై ఎల్లమ్మ ఆలయం వద్ద పాక శాల నిర్మిస్తానని హైదరాబాద్ చెందిన భక్తుని నుండి ఐదు లక్షలు తీసుకొని ఆ నిర్మాణాన్ని మధ్యలోనే ఆపేశాడని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తానని స్థానికుల వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో పెట్రోల్ డబ్బాలతో నిరసన తెలిపిన మార్పు రాకుండా స్థానికేతరులను రిక్రూట్ చేసే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. చైర్మన్ చెప్పినట్టు వినకపోతే ఆలయ ఉద్యోగులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని అన్నారు. పదేళ్లుగా ఆలయంలో జీతాలు లేక ఉచితంగా పని చేస్తున్న స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే వాళ్ల ఉసురు తగులుతుందన్నారు. ఆలయం వద్ద అవినీతికి పాల్పడుతూ ఏమీ ఎరగనట్టు నీతులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, నాయకులు తేలు ఇస్తారి, సార్ల యాదయ్య, మేకల కృపాకర్, నూకల శ్రీనివాస్, శ్రవణాచారి, తాడూరి నరేష్ పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల గొల్లపల్లి చౌరస్తాలో శనివారం మహదేవ్ బ్యాటరీస్ దుకాణాన్ని వెంకటేశం స్థాపించారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాగుల రాజు ,మార్కుక్ మండల బిఆరెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకాల కనకయ్య, మార్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఇంతకుముందు బ్యాటరీల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. నేటి నుండి మండల కేంద్రంలో వివిధ వాహనాలకు మరియు గృహ అవసరాలకు బ్యాటరీలు జగదేవ్ పూర్ లో దొరకడం సంతోషకరమైన విషయమని తెలిపారు. అలాగే యువత కూడా వెంకటేష్ మాదిరిగా స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని అన్నారు.స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవాలని సూచించారు. నిరుద్యోగిగా ఉండకుండా స్వయం ఉపాధి పై మొగ్గచూపి మిగతా యువకులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బి ఎస్ పి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ , ముదిరాజ్ సంఘము మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేష్, వార్డ్ సభ్యులు మహేష్, బిఎస్పీ నియోజకవర్గ నాయకులు కరుణాకర్, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధికి రూ.75 కోట్లు మంజూరు

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి పెండింగ్ పనులకు, నూతన పనులకు కావాల్సిన నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు మంజూరు చేసినట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఒక్కొక్క దానికి కోటి 43 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులకు 18 కోట్ల 77 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. తూప్రాన్ ఉమ్మడి మండలానికి కోటి 70 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ తో పాటు మండలం కు తొమ్మిది కోట్ల ఒక లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు, అదేవిధంగా జగదేవ్పూర్ మండలంలో రెండు కోట్ల 32 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. కొండపాక ఉమ్మడి మండలంలో కోటి పదహారు లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. ములుగు, మర్కుక్, మండలాలు కలిపి అభివృద్ధికి నాలుగు కోట్ల 58 లక్షల రూపాయలు మంజూరు చేయగా గజ్వేల్ నియోజకవర్గం లోని అన్ని పట్టణాలు ఆరోగ్య పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు 56 కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ఆయన చెప్పారు. గజ్వేల్ మున్సిపాలిటీ తో పాటు రూరల్ మండలానికి 9 కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరు చేయగా, జగదేవ్పూర్ మండలం కు తొమ్మిది కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. కొండపాక, కుక్కునూరుపల్లి మండలాలకు 8 కోట్ల 90 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. తూప్రాన్ మున్సిపాలిటీ ఐదు కోట్ల మూడు లక్షలు మంజూరు చేయగా, మనోరబాద్ మండలం కు నాలుగు కోట్ల 93 లక్షలు మంజూరు చేశారన్నారు. వర్గల్ మండలంకు 8 కోట్ల, 82 లక్షలు మంజూరు చేయగా, మండలంకు మూడు కోట్ల 73 లక్షలు మంజూరు చేశారు. ములుగు మండలంకు ఆరు కోట్ల రెండు లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మాల మాదిగలు ఐక్యంగా ఉండాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో గల మూడో వార్డు లో ఉన్న ఎస్సి మాల అంబేద్కర్ భవనంలో మాల మాదిగల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంబేద్కర్ సంఘం నాయకులు తాడేం పెద్ద యాదగిరి, డాకని భిక్షపతి గార్లు మాట్లాడుతూ మాల మాదిగలు ఐక్యంగా ఉండి ముందుకు సాగినప్పుడే ఏదైనా సాదించుకోవచ్చని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రజ్ఞాపూర్ లో నూతనంగా నిర్మించే అంబేద్కర్ విగ్రహానికి అందరూ కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అందరూ సమిష్టిగా ఉండి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహంతో పాటు మహనీయుల విగ్రహాలు జ్యోతిరావు పూలే , సావిత్రిబాయి పూలే విగ్రహాలు నెలకొల్పి మహనీయుల బాటలో నడవాలని తెలియజేశారు. ఈసందర్భంగా మహనీయుల విగ్రహాలు నెలకొల్పుటకు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పెర్క పరశురాములు, డాకని భిక్షపతి, సల్ల శ్రీనివాస్, రాయపోల్ పరశురాములు, బత్తుల బాబు, గుండ్ర సాయిలు, నర్సీ స్వామి, తాడేం వెంకటేష్, పంబాల ఎల్లం, గుండ్ర రామచంద్రము , రాజి ప్రభు , ఎర్ర ఎల్లేశ్ , కొలుపుల నాగార్జున, సోం నరేష్, బత్తుల మహేందర్, ఈది దుర్గయ్య, డాకని దత్తయ్య, కొడిమల్ల ప్రసాద్, పేర్క బాలయ్య, గుండ్ర యాదగిరి, నర్సీ రవి లు ఎన్నికైనారు. ఈసమావేశంలో గుండ్ర నర్సయ్య , ఎర్ర ముత్యాలు , గజ్వేల్ నర్సింలు , పెర్క రామస్వామి, నర్సీ చంద్రయ్య, గుండ్ర నర్సింలు, తాడేం ఉప్పలయ్య, ఎర్ర లింగం, రాజి లక్ష్మీ నర్సయ్య, ఈది యాదగిరి మరియు జై భీమ్ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మహాసభకు జర్నలిస్టులు తరలిరండి



నవతెలంగాణ-జగదేవపూర్

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సిద్దిపేట జిల్లా మహాసభ ఈనెల 10న సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని టియూడబ్ల్యూజే జిల్లా ప్రచార కార్యదర్శి డి.కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9:30 కి సమావేశం ప్రారంభం అయ్యే సభకు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు తన్నీరు హరీష్ రావు, ముఖ్య అతిథి గా హాజరవుతున్నారు. అలాగే ఆత్మీయ అతిధులుగా ఎంపి కొత్తప్రభాకర్ రెడ్డి, టియూడబ్ల్యూజే యూనియన్ జాతీయ నాయకులు కె..శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ కవి, రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్, ప్రధాన కార్య దర్శి విరాహత్ అలీ, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి, రఘోత్తం రెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వడితేల సతీష్ కుమార్, మానకొండూరు శాసన సభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లాకలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా పోలీస్ కమీషనర్ శ్వేత, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్మెన్ విజిత వేణుగోపాల్ రెడ్డి, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు హాజరై సభను విజయవంతం కోరారు.

కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తాం



నవతెలంగాణ-కొండపాక

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా రాష్ట్రానికి అందిస్తామని వెలికట్ట ఎంపీటీసీ కొండపాక మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబాగౌడ్ అన్నారు. వెలికట్ట చౌరస్తా వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను రాజులుగా మార్చేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు వెన్నంటే ఉంటారన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా ఆయన పని చేస్తున్నారని కొనియాడారు. దళితబంధు పథకం ద్వారా దళితులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు మాని అభివృద్ధిని చూడాలని హితవు పలికారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రానున్న రోజుల్లో కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలకం కానున్నారని తెలిపారు. తెలంగాణ పథకాలు దేశమంతా అమలు కావాలని కోరుకునే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కండ్ల ముందు కనిపిస్తున్నా బీజేపీ, కాంగ్రెస్ నేతలు కండ్లు ఉండి కూడా చూడలేని కబోదులుగా మారారని పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రగతిని సాధించిందని.. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. నగరంలో శాంతిభద్రతల కారణంగా ప్రపంచ స్థాయి సంస్థలు పెట్టుబడులు పెడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కానీ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేవలం మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయంగా లబ్ది పొందుతున్నారని విమర్శించారు.

లబ్ధిదారులకు రూ.2.45 కోట్ల చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తిదారులకు ప్రకటించిన రూ. 1లక్ష సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా 4640 దరఖాస్తులు రాగా 3768 మంది అర్హులుగా నిర్ధారించడం జరిగిందని, మొదటి విడతగా 245 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ చెక్కులను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ తో కలిసి పంపిణీ చేశారు.ఎంపీ మాట్లాడుతూ,సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.తెలంగాణ ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న సీఎం ఆలోచనలో భాగంగా కులవృత్తిదారులకు రూ. 1 లక్ష ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నారని చెప్పారు.తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ప్రజల్లో తమ ప్రభుత్వానికి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు.దళిత బంధు, బీసీలకు లక్ష సాయం, ఇతర పథకాలు నిరంతరాయంగా అందజేయడం జరుగుతుందన్నారు. పనిచేసే కెసిఆర్ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. జిల్లా ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఈడీలు శ్రీరామ్ రెడ్డి,మురళి, ఆర్ డి ఓ రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్,ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ పలువురు పాల్గొన్నారు.

11న జాతీయ అప్రెంటిస్ మేళా

నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 11న 'ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా' నిర్వహిస్తున్నట్లు అయితే కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ శనివారం తెలిపారు. ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో అప్రెంటిస్ ఉద్యోగ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పదవ తరగతి,ఐటిఐ మెమో, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫోటోలతో పాటు ఓ అప్లికేషన్ ను జతపరిచి ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు. మరిన్ని వివరాలకు దుబ్బాకలోని ఐటిఐ కళాశాలను సంప్రదించాల్సిందిగా కోరారు.

ఎమ్మెల్యే జూటామాటలు నమ్మొద్దు

- సొంత గూటికి చేరిన పోతారెడ్డిపేట సర్పంచ్
- మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కొద్ది రోజులుగా దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జోరు సాగుతున్నాయి. శనివారం పోతారంలోని మెదక్ ఎంపీ , దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో నూతన అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామ సర్పంచ్ పుట్లగారి శంకర్ 10 మంది బీజేపీ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పుట్ల గారి శంకర్ తో పాటు పుట్లగారి కృష్ణ, ఉడుత అశోక్, ఆకారం శ్రీనివాస్, ఉప్పరి విగ్నేష్, చిట్టబోయిన కృష్ణ, డప్పు రాజు, కాల్వల బాలరాజు, కర్రోళ్ల చిన్న కాళిదాస్, బ్యాగరి రాజులకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ ప్రజలు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు చెప్పిన మాయమాటలు, జూట మాటలు నమ్మి మోసపోయారని రానున్న రోజుల్లో దుబ్బాక యువత, ప్రజలు మరోసారి నమ్మి మోసపోయే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దుబ్బాకలో తిరిగి గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. డీసిసిబీ ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు మంద చంద్రసాగర్, మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవీ, బీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ, సుంకరి లింగం, పాతూరి శ్రీనివాస్ గౌడ్, రవి చారి తదితరులు ఉన్నారు.

కొండాపూర్ గ్రామంలో ఘనంగా కాళోజీ జయంతి



నవతెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ భాష యాస లోని మాధుర్యాన్ని తన రచనలతో వెలిగెత్తి చాటిన వ్యక్తి ప్రజా కవి కాళోజి అని ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్దిరాజు పేర్కొన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో కాళోజి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల తెలంగాణ ఉద్యమంలో తైనదైన శైలిలో తన మాట రచనల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించడమే కాకుండా తెలంగాణ అస్తిత్వానికి రూపకల్పన చేసిన మహానుభావుడని ఆయన కొనియాడారు. అందుకే ఆయన పుట్టినరోజును తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం మనందరం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ లోని ప్రజలు, యువకులు యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పురస్కారాలతో కవులు, రచయితలకు ఉత్సాహం



నవతెలంగాణ- సిద్దిపేట

పురస్కారాలు కవులను, రచయితలను ఉత్సాహపరుస్తాయని కీర్తి పురస్కార గ్రహీత శ్రీ సంకనాభట్ల చినరామకృష్ణ అన్నారు. పెందోట బాలసాహిత్య పురస్కారాలు డాక్టర్ వాసరవెల్లి పరుశరాములు, ఎమ్మార్ మూర్తి, శైలజ మిత్ర, డాక్టర్ బి సుధాకర్, దారం గంగాధర్, పత్రాయలు కాశీ విశ్వనాథం, కుమారి శ్రీలత కుమారి, కుమార్ చంద్రశేఖర్ బాల కవులకు పురస్కారాలు శనివారం ప్రెస్ క్లబ్‌లో అందజేశారు. మేలుకొలుపు, బాలసాహిత్య సృజన కారుల పరిచయము, మానవ చిగురులు సాహసవీరుడు నాలుగు పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పెందోట వెంకటేశ్వర్లు వ్యవహరించారు. సాహిత్యాభిమాలు, కవులు, రచయితలు, బాల సాహిత్య వేత్తలు బాలబాలికలు పాల్గొన్నారు.

క్వాలిటీ బేకరీని ప్రారంభించిన వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని వంటిమామిడి లో క్వాలిటీ బేకరీని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తో కలిసి ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గం అభివృద్ధిలో ముందుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి , కొన్యాల బాల్రెడ్డి స్థానిక సర్పంచ్ హంస మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి సమీర్ బాపురెడ్డి పాల్గొన్నారు

ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-తొగుట

గత కొద్దిరోజులుగా తొగుట ఎస్ పోస్టు కాళీగా ఉన్న విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి బి.లింగం ఎస్ఐ బాధ్యతలు స్వీకరించారు. కొద్దిరోజుల క్రితం కర్ణకార్ రెడ్డి బదిలీ పై మనోహర బాద్ కు వెళ్లడంతో అప్పటి నుండి నిన్నటి వరకు ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉండడంతో మెదక్ నుండి బదిలీ పై వచ్చిన బి.లింగం బాధ్యతలు చెప్పట్టా రు.బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కి సిఐ కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

చేర్యాలలో లఘు చిత్రం షూటింగ్



నవతెలంగాణ-చేర్యాల

మద్యం మత్తులో యువత చిత్తు అనే లఘు చిత్రాన్ని చేర్యాల పోలీస్ వారి ఆధ్వర్యంలో చిత్ర నిర్మాత ఓరుగంటి బొట్టు శంకర్ సహకారంతో సిద్దిపేట మూవీస్ యూట్యూబ్ ఛానల్ ద్వారా చిత్రీకరిస్తున్న మద్యం మత్తులో యువత చిత్తు అనే లఘు చిత్రాన్ని శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలో షూటింగ్ ప్రారంభించారు. ఈ చిత్రంలో మైనర్లు వాహనం నడపడం, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, మద్యం, గంజాయి మత్తులో యువత చిత్తయి తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని కోరుతూ యువత మంచి సన్మార్గంలో నడవాలనే ఉద్దేశ్యంతో ఈ సినిమా చిత్రీకరణ చేస్తున్నట్లు దర్శక నిర్మాతలు పేర్కొన్నారు. ఈ షుటింగ్ కు సహకరించిన చేర్యాల పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాతగా ఓరుగంటి బొట్టు శంకర్, డైరెక్టర్ గా లింగంపల్లి నవీన్, నటీ నటులుగా అందె అశోక్, అంబటి అంజయ్య గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, దర్శనం రాహుల్, ఎండీ. అక్బర్ బాషా, సుజాత, సింగపాక మనోజ్, తిగుల్ల రాకేష్, అందె కిరణ్, కెమెరామెన్ లుగా కందుకూరి సాత్విక్, వల్లూరి విజయ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని పోతారం గ్రామంలో అక్బర్ పేట-భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామ గౌడ సంఘ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల ప్రొసిడింగ్ కాపీలను బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమణీ మల్లయ్య, గౌడ సంఘం సభ్యులు రాజేంద్ర గౌడ్ లకు అందజేశారు.